

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 95 | ఆదివారం 05- 04 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## గ్యాస్ కోసం పడిగాపులు



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### బావిలోకి దూసుకెళ్లిన కారు
### ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే

## బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

### వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
### ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో

## దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్..

### రాత్రికి రాత్రే లీటర్ పెట్రోల్‌పై రూ.80 తగ్గింపు



ఇంధన ధరల పెంపుపై తీవ్ర ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారీగా పెంచిన పెట్రోల్ ధరలను రాత్రికి రాత్రే తగ్గించింది. లీటర్ పెట్రోల్‌పై ఏకంగా 80 పాకిస్థానీ రూపాయలు (పీకేఆర్) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో అక్కడ లీటర్ పెట్రోల్ ధర 378 రూపాయలకు దిగివచ్చింది.

## అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను



### చకచకా పనులు సాగి తీరాల్సిందే
### అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
### అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
### నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని

## అమిత్ షా పర్యటనలో ఘర్షణ

### సీరియస్‌గా తీసుకున్న ఇసి
### డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్



పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

### సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
### కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

### బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
### అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్ల లోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు.

## సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

### ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది
### తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం



## ప్రధాని కలలు కంటున్నారు, రెండు చోట్లా గెలుపు మాదే:



తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల్లో తమ విజయావకాశాలు చాలా బాగున్నాయని చెప్పారు. శనివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రజలు

## ఇరాన్‌పై ఆగని దాడులు..



### శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చి

అమెరికాతో చర్చలకు ఇరాన్ నిరాకరించిందంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే తమపై బలవంతంగా రుద్దిన

## ఇజ్రాయెల్‌కు చెందిన నౌకపై దాడి చేశాం:



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ వాణిజ్య నౌకపై డ్రోన్‌తో దాడి చేసి ధ్వంసం చేశామని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) శనివారం ప్రకటించింది. దీనికి ప్రతిగా టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై వైమానిక దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## ప్రధాని కలలు కంటున్నారు, రెండు చోట్లా గెలుపు మాదే

డీఎంకే, కాంగ్రెస్‌తో ఉన్నారని, బీజేపీతో కాదని అన్నారు. 'కాంగ్రెస్, డీఎంకే కూటమి పాండిచ్చేరిలో గెలుపు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్‌దే ఎప్పుడూ విజయం. మా రికార్డు చాలా బాగుంది. ప్రధానమంత్రి కలలు కంటున్నారు. మేము మాత్రం కలగనడం లేదు. ప్రజలు మాతో ఉన్నారు, ప్రధాని మోదీతో కాదు. ఎన్నికల్లో మాకు విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి' అని ఖర్గే చెప్పారు. దీనికి ముందు ఆయన పాండిచ్చేరిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు.

**పుదుచ్చేరిని లూటీ చేసిన కూటమి ప్రభుత్వం** పుదుచ్చేరిలోని అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ), భాగస్వామ్య పార్టీ బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేసిందని ఖర్గే ఆరోపించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పుదుచ్చేరికి పూర్తి స్థాయి హోదా ఇవ్వాలి. ఎందుకంటే ప్రభుత్వ ప్రక్రియలో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారు. పుదుచ్చేరిలో 30 శాతం కమిషన్ వ్యవహారం నడుస్తోంది. ఎన్ఆర్, బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేస్తున్నారు. అన్నిచోట్లా అవినీతి జరుగుతోంది. అవినీతి అస్సలు లేదని మోదీ చెబుతున్నారే కానీ ప్రతీదీ లూటీ చేసి అదానీకి కట్టబెడుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ బీజేపీ ప్రభుత్వం 450 లిక్కర్ షాపులు తెరవడాన్ని, డ్రగ్స్ కేసులు పెరగడాన్ని ఆయన ప్రశ్నించారు.

**గత ఎన్నికల్లో..** పుదుచ్చేరిలో జరిగిన 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ 10 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. డీఎంకే 6 సీట్లు గెలుచుకుంది. బీజేపీ, కాంగ్రెస్ చెరో 6 సీట్లు దక్కించుకున్నాయి. 84.8 శాతం పోలింగ్ జరిగింది. దీనికి ముందు 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లతో మెజారిటీ సాధించగా, ఏఐఎన్ఆర్‌సీ 8 సీట్లు, అన్నాడీఎంకే 4 సీట్లు, డీఎంకే 2 సీట్లు గెలుచుకున్నాయి. 83.6 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పుదుచ్చేరి ప్రస్తుతం అసెంబ్లీ గడువు జూన్ 15వ తేదీతో ముగియనుంది.

## సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

## ఇరాన్‌పై ఆగని దాడులు..

ఈ యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శనివారం స్పష్టం చేశారు. అమెరికా మీడియా తమ వైఖరిని తప్పుగా చిత్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో జరిగే చర్చలకు ఇరాన్ హాజరుకావడం లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఖండిస్తూ అరాఘ్చీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఒక ప్రకటన విడుదల చేశారు. "చర్చల కోసం ఇస్లామాబాద్ వెళ్లడానికి మేము ఎప్పుడూ నిరాకరించలేదు. మధ్యవర్తిత్వ ప్రయత్నాల కోసం పాకిస్థాన్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌తో పాటు ఇతర ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖొమైనీ మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది. "మాపై రుద్దిన ఈ చట్టవిరుద్ధమైన యుద్ధానికి శాశ్వతమైన, నిశ్చయాత్మకమైన ముగింపు పలికే నిబంధనలే మాకు ముఖ్యం" అని అరాఘ్చీ తన ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కన్నా, యుద్ధాన్ని పూర్తిగా ఆపే ఒప్పందంపైనే తమ దృష్టి ఉందని ఆయన పరోక్షంగా తేల్చిచెప్పారు.

## ఇజ్రాయెల్‌కు చెందిన నౌకపై దాడి చేశాం

డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించింది. బహ్రెయిన్‌లోని ఖలీఫా బిన్ సల్మాన్ పోర్టులో ఉన్న 'ఎంఎస్ సీ ఇషికా' అనే వాణిజ్య నౌకను తమ శక్తివంతమైన ప్రక్షేపకాలతో లక్ష్యంగా చేసుకున్నామని ఐఆర్జీసీ నేవీ తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై చేపట్టిన దాడుల్లో ఇది 95వ వేవ్ అని పేర్కొంది. మరోవైపు, ఇజ్రాయెల్ సైన్యం టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలపై విరుచుకుపడింది. నిఘా సమాచారం ఆధారంగా ఇరాన్ క్షిపణి నిల్వ కేంద్రాలు, ఆయుధ పరిశోధన-అభివృద్ధి కేంద్రాలు, ఇతర సైనిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడులపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఇదిలా ఉండగా, ఇరాన్‌లోని ఖుజెస్థాన్ ప్రావిన్స్‌లో ఉన్న పలు పెట్రోకెమికల్ కంపెనీలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడ్డారని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇటీవలే ఇరాన్ తమ గగనతలంలోకి ప్రవేశించిన రెండు అమెరికా ఎఫ్-15 యుద్ధ విమానాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీని అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసి హతమార్చినప్పటి నుంచి ఈ దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి.

## అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

## బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

## దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్..

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం నాడే షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం పెట్రోల్‌పై 43 శాతం, హైస్పీడ్ డీజిల్‌పై 55 శాతం ధరలను పెంచింది. దీంతో లీటర్ పెట్రోల్ ధర 458 రూపాయలకు, డీజిల్ 520 రూపాయలకు చేరడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ప్రభుత్వంపై సామాన్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో 24 గంటల్లోపే సర్కార్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. శుక్రవారం రాత్రి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్, ధరల తగ్గింపును ప్రకటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న సంఘర్షణే ఇంధన ధరల పెరుగుదలకు కారణమని అంగీకరించారు. అయితే, ధరలను నియంత్రించేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కనీసం నెల రోజుల పాటు ఈ కొత్త ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. హైస్పీడ్ డీజిల్‌పై లెవీని కూడా తొలగించినట్లు తెలిపారు.తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నుంచి భారీగా రుణాలు తీసుకుంటోంది. ఇంధన ధరల పెంపు, పన్నుల భారం వంటి కఠిన షరతులను ఐఎంఎఫ్ విధించడంతో పాక్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఒకవైపు ఐఎంఎఫ్ షరతులు, మరోవైపు ప్రజల ఆగ్రహం మధ్య నలిగిపోతోంది. ఇంధన ధరల పెరుగుదల పాకిస్థాన్ వంటి పేద దేశాల్లో ఆహార సంక్షోభానికి దారితీస్తుందని ఐఎంఎఫ్ సైతం ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పాక్ ప్రభుత్వం దేశంలో ఇంధన పొదుపు చర్యలు కూడా చేపట్టింది. ప్రభుత్వ కార్యాలయాల పనిదినాలను వారానికి నాలుగు రోజులకు కుదించింది. విద్యాసంస్థలకు సెలవులు పొడిగించి, ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశించింది.

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఒకే

అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## అమిత్ షా పర్యటనలో ఘర్షణ

బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

# ఎన్నికల వార్డుల విభజన ప్రక్రియ అప్రమత్తంగా చేపట్టండి.

### ఏప్రిల్ 10 నుండి 16 వరకు ప్రజల అభిప్రాయాలు తెలియజేయవచ్చు. కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి నగరంలో పెరగనున్న ఎన్నికల వార్డుల విభజన, పెంపు ప్రక్రియను అప్రమత్తంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో జనాభా ప్రాతిపదికన ఎన్నికల వార్డుల విభజన, పెంపుపై నగరపాలక సంస్థ రెవిన్యూ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, స్వర్ణ వార్డు కార్యదర్శులతో శనివారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్ లలో జనాభాకు అనుగుణంగా ఎన్నికల వార్డుల సంఖ్య పెంచేందుకు ఏప్రిల్ 1 తారీఖున జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆ మేరకు తిరుపతి నగరపాలక సంస్థలోని 50 వార్డులను 66 వార్డులకు పెంచేలా నిర్ణయించారని తెలిపారు. ఈ వార్డుల విభజన, పెంపు ప్రక్రియ లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే నెంబర్లు, జనాభా, తదితర వాటిని ప్రామానికంగా జాగ్రత్తగా పరిశీలించి విభజన చేయాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీ లోపు వార్డుల విభజన ప్రక్రియ ముసాయిదా సిద్ధం చేయాలని తెలిపారు. వార్డులను విభజించే ప్రతిపాదనను ఫారం 1 ద్వారా 10 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నగరపాలక సంస్థ నోటీసు బోర్డు, ఇతర ప్రకటనల ద్వారా ప్రజల అభ్యంతరాల కొరకు ఉంచాలని తెలిపారు. 25 వ తేదీ లోపు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఎన్నికల వార్డుల విభజన ప్రతిపాదనలను ఖరారు చేసి, మున్సిపల్ పరిపాలన కమిషనర్ & డైరెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. మే రెండవ తేదీ లోపు ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను, మున్సిపల్ కార్పొరేషన్ యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, మున్సిపల్ పరిపాలన కమిషనర్ & డైరెక్టర్ చేత మున్సిపల్ కార్పొరేషన్ యొక్క వార్డు విభజన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరుగుతుందని తెలిపారు. మే 5వ తేదీ లోపు కమిషనర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ఫారం 6 లో తుది నోటిఫికేషన్ ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిసిపీలు ఖాన్, దేవి కుమారి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీలు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, పాల్గొన్నారు.




## పురుగుల మందు తాగిన యువకుడు మృతి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 4 :** బండి ఆత్మకూరుకు చెందిన మారాసు బాలయ్య (36) అనే యువకుడు శనివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. ఈ మేరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి బండి ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందింది. ఈనెల రెండవ తేదీన బండి ఆత్మకూరులోని ఆశ్రమంలో బాలయ్య పురుగుల మందు తాగాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సలు నిర్వహించిన అనంతరం అతనిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి అక్కడ విషమించడంతో అదే రోజు సాయంత్రం నంద్యాల నుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం బాలయ్య మృతి చెందాడు. గత కొద్ది కాలం నుండి బాలయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు. అనారోగ్యం బారి నుండి కోలుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు నెలల క్రితమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. బాలయ్యకు ఇరువురు కుమారులు ఉన్నారు. బాలయ్య మృతిని ఈ ప్రాంతవాసులు విని ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ముగిసిన బేతంచెర్ల మండల సర్పంచుల పదవీ కాలం.

### ఎంపీడీఓ కార్యాలయం లో సర్పంచుల వీడ్కోలు -- సన్మాన సభ.

**బేతంచెర్ల ఏప్రిల్ 4 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని అందరి సర్పంచుల పదవీ కాలం గురువారం అనగా తేదీ.02/04/2026న ముగిసినది. కావున , వారి యొక్క పదవీ కాలాన్ని సర్పంచులందరూ దిగ్విజయంగా పూర్తి పూర్తి చేసినందుకు గాను, సర్పంచులందరికి తేదీ. 04/04/2026 శనివారం నాడు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్తు కార్యాలయము నందు మండలంలోని సర్పంచుల అందరికీ సన్మానం చేయడం జరిగినది ఇందులో భాగంగా బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి మరియు మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం. ఫజుల్ రహమాన్ మరియు డిప్యూటీ ఎంపీడీవో, ఎఓ,పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది.



# జీరామ్జీ చట్టాన్ని రద్దుచేయాలి

### 10 నుండి 12 వరకు జరుగు పాదయాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయండి

**కర్నూలు నందిపత్రిక** కేంద్రప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి చట్టంను రద్దుచేసి జీరామ్జీ చట్టాని తేవడం దుర్మార్గమని వెంటనే జీరామ్జీ చట్టంను రద్దుచేయాలని ఏపీ వ్యవసాయకార్మికసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలు డిమాండ్ చేశారు. శనివారం సీఆర్ భవన్ ఈనెల 10 నుండి 12 వరకు అనంతపురం నుండి బండపల్లి వరకు జరుగు ఏపీ వ్యవసాయ కార్మికసంఘం, సీపీఐ ఆధ్వర్యంలో జరుగు పాదయాత్ర, బహిరంగ సభన. గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో గతంలో కేంద్రప్రభుత్వం 90శాతం నిధులు ఇచ్చేదని రాష్ట్రప్రభుత్వం 10శాతం వాటా ఇచ్చేదన్నారు, ఈనూతన చట్టం వలన రాష్ట్రప్రభుత్వం తన వాటాగా 40శాతం ఇవ్వాలని నిర్ణయించడం వలన చాలా రాష్ట్రాలు చేతులు ఎత్తేసే పరిస్థితి ఉందన్నారు. గ్రామీణ ఉపాధి చట్టం వలన గ్రామాల్లో వలసలు తగ్గి పేదల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగైందన్నారు. అయితే నేడు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఈ చట్టంను మార్పులు చేస్తూ పేదలు కడుపు కొడుతూ, కార్పొరేట్ల ఊడిగం చేసే పద్దతుల్లో పాలన సాగుతుందన్నారు. 12 సం మోడీ పాలనలో రైతాంగానికి చేసింది ఏమి లేదన్నారు. కేంద్రప్రభుత్వం తక్షణమే జీరామ్జీ చట్టాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధిహామీ చట్టంను యధావిధిగా అమలు చేయాలని కోరారు. జాతీయ ఉపాధీ హామీ చట్ట దేశంలో మొట్టమొదట ప్రారంభించిన బండపల్లికి అనంతపురం నుండి పాదయాత్ర ద్వారా చేరుకుని అక్కడ బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా, జాతీయ నాయకులు నారాయణ, జాతీయ కార్యదర్శులు అనీరాజ, పల్లావెంకటరెడ్డి, హాజరవుతారన్నారు. 10వ తేది నుండి 12 వరకు జరుగు పాదయాత్రలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ, సీపీఐ రాష్ట్రకార్యదర్శి జీ ఈశ్వరయ్య, రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయప్రదాన కార్యదర్శి గుల్జర్ సింగ్ గోరియా, జాతీయ కార్యదర్శి వీఎస్ నిర్మల్, ఏపీ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ జల్లివిల్సన్, సీహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు జాఫర్లు పాల్గొంటారన్నారు. ఈ గోడపత్రికలు విడుదల చేసిన వారిలో ఏపీ వ్యవసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఎస్ నభిరసూల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాస్కర్యాదవ్, ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి డీ శ్రీనివాసరావు, డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏపీ రైతుసంఘం కర్నూలు రూరల్ మండల కార్యదర్శి జీ సురేంద్రయాదవ్, రామచంద్రుడు, ఆచారి తదితరులు ఉన్నారు.




## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి...

### ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక....** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుని, భగవంతుని అనుగ్రహాన్ని పొందాలన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు...గుడ్ ఫ్రైడే, ఈస్టర్ లను పురాష్కరించుకుని సిటీ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక కోల్స్ చర్చి ఆవరణంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణ పునరుత్తానం జ్ఞపకం చేసుకోవడం హర్షనీయమన్నారు.. ఇక కర్నూలు మత సామారస్యానికి, ఐక్యత కు నిదర్శనంగా నిలుస్తుందని, ఈ ప్రాంతంలో అందరూ అన్ని పండుగలను కలిసి మెలిసి జరుపుకుంటారని ఆయన తెలిపారు...సిటీ పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్ డా.సజీవ రాజు, కన్వీనర్ దాసరి సుదీర్, నగరంలోని పలు చర్చ్‌ల పాస్టర్లు,స్థానిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు...




## వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి బుగ్గన.

**బేతంచెర్ల ఏప్రిల్ 4 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామానికి చెందిన గుద్దేటి నాగేశ్వరరెడ్డి కుమార్తె అగు లక్ష్మీ హరిత & చైతన్య ల వివాహం సోమయాజుల పల్లె దగ్గర ఉన్న సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగింది.అలాగే బేతంచెర్ల మండల పరిధిలోని తవిసి కొండ గ్రామానికి చెందిన "కీ "శే "లు నేగటూరు డీలర్ నాగేశ్వరరెడ్డి భార్య సులోచనా దేవి కుమారుడు వెంగళ్ రెడ్డి & లక్ష్మీ ప్రసన్న వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని టీ.టీ.డీ. కళ్యాణ మండపం లో శనివారం నాడే జరిగింది ఈ వివాహాలకు హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరై,నూతన వధూ వరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గనతో పాటు బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్. లక్ష్మిరెడ్డి, బేతంచెర్ల నగర పంచాయితీ వార్డు కౌన్సిలర్ చింతా నాగిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, గొర్మాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ,వైసిపి నాయకులు తవిసి కొండ తిరుమలేశ్వర రెడ్డి, తదితరులు వివాహానికి హాజరై నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# ఆత్మకూరులో 'కేటుగాళ్ల' హల్చల్..

### బస్టాండే వారి అడ్డా! - నిఘా నీడలోనే బైకుల మాయం పోలీసులకు సవాల్‌గా మారిన వైనం

**ఆత్మకూరు, ఏప్రిల్ 4: ( నంది పత్రిక )** ఆత్మకూరు పట్టణంలో బైక్ దొంగలు బరితెగిస్తున్నారు. సామాన్యుల రవాణా సాధనమైన ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణను దొంగలు తమ అడ్డాగా మార్చుకున్నట్లు కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ పార్క్ చేసిన వాహనాలు వరుసగా మాయమవుతుండటంతో వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.






**చాకచక్యంగా చోరీలు..** ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్ ఆవరణలో, సీసీ కెమెరాల నిఘా ఉన్నప్పటికీ దొంగలు ఏమాత్రం భయపడటం లేదు. నిఘా కెమెరాల కళ్లు గప్పి అత్యంత చాకచక్యంగా లాక్‌లు తీసి వాహనాలతో ఉడాయిస్తున్నారు. ప్రయాణాల నిమిత్తం తమ వాహనాలను బస్టాండ్‌లో పార్క్ చేసి వెళ్తున్న వారు, తిరిగి వచ్చి చూసేసరికి తమ వాహనాలు కనిపించకపోవడంతో లబోదిబోమంటున్నారు.

**పోలీసులకు సవాల్..** వరుస చోరీల ఘటనలు స్థానిక పోలీసులకు పెద్ద సవాల్‌గా మారాయి. పట్టణంలో గస్తీ పెంచాలని, సీసీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ముఠాను వెంటనే పట్టుకోవాలని బాధితులు కోరుతున్నారు. బస్టాండ్ ప్రాంతంలో హోంగార్డుల నిఘా పెంచడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లక్షల రూపాయల విలువ చేసే వాహనాలు క్షణాల్లో మాయమవుతుండటంతో, ఇకనైనా యంత్రాంగం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు వేగవంతం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్




**కర్నూలు నంది పత్రిక.....** నగరంలో వీధి కుక్కల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని, తాత్కాలిక డాగ్ షెల్టర్ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గార్గేయపురం డంప్‌యార్డును సందర్శించారు. బయో మైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల అమలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. డిఈఈ పవన్ కళ్యాణ్, శానిటేషన్ ఇంస్పెక్టర్ యువరాజు, స్వరాష్ట్ర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**కర్నూలు నంది పత్రిక....**ఈ నెల 6వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.



## టి.టి.డి చైర్మన్ బి.ఆర్ నాయుడును తక్షణమే పదవి నుండి తొలగించాలి

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

**కర్నూలు నంది పత్రిక....** టి.టి.డి చైర్మన్ బి.ఆర్ నాయుడును తక్షణమే పదవి నుండి తొలగించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి.ఆర్ నాయుడు వ్యవహార శైలి, ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాలు దేవస్థానం ప్రతిష్టకు మచ్చ తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి పవిత్ర సంస్థలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే ముఖ్యమని, అలాంటి సందర్భంలో వివాదాలకు కారణమవుతున్న వ్యక్తులు ఆ పదవిలో కొనసాగడం సరైనది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బి.ఆర్ నాయుడిని పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.



## తిరుమల పవిత్రతను కాపాడండి: టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు తొలగింపుకు వైఎస్ఆర్ సీపీ డిమాండ్



**నందిపత్రిక -ప్యాపిలి** తిరుమల తిరుపతిదేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును తక్షణమే పదవి నుంచి తొలగించాలని మెట్టు వెంకటేశ్వర రెడ్డి,కృష్ణరెడ్డి,రామచంద్ర రెడ్డి, బోర మల్లిఖార్జునరెడ్డి,బోరెడ్డి రఘు, వి శ్రీను డిమాండ్ చేసారు. శనివారం ప్యాపిలి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ నాయుడు తొలగించాలని నినాదాలు చేశారు.వారు మాట్లాడుతూ బి.ఆర్. నాయుడు తన అనైతిక ప్రవర్తనతో అత్యంత పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవికి కలంకం తెచ్చారని, ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని వివాదాస్పద వీడియోల నేపథ్యంలో, ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని, తిరుమల పవిత్రతను కాపాడాలంటే బి.ఆర్. నాయుడును తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని, అంతవరకు ఆయన్ను బాధ్యతల నుంచి తప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి,ఎర్రిస్వామి,కొలిమి బషీర్, పర్వతం శ్రీను, పాండు,నాగరాజు, రామూర్తి,జయరాముడు, నాయుడు,మద్దిలేటి,రంగన్న,నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేలా గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయండి




**కర్నూలు నంది పత్రిక....** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శనివారం నాడు జిల్లా న్యాయ సేవా సదన్ నందు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ తో ప్రజలలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేలా గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూల్ నందు గల విలేజ్ అర్బన్ సెంటర్లలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కీలక సమస్యలపై ప్రచారం చేయాలని కోరారు. అలాగే ప్రజల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందించే చర్యలు చేపట్టాలని కోరారు. వైద్య సదుపాయం అందుబాటులో లేని గ్రామాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ మరియు ఇతర డాక్టర్స్ పాల్గొన్నారు.

## అమెరికా అనుమతితో చమురు ఎగుమతులు..!

చమురు సరఫరా కోసం తమకు ఇతర దేశాల అనుమతి అవసరం లేదని రష్యా స్పష్టం చేసింది. అమెరికా ఆదేశాలతో ప్రపంచ దేశాలకు రష్యా చమురు విక్రయిస్తోందని వార్తలు వచ్చాయి. దీనిని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. ఏ దేశానికి ఎంత చమురు సరఫరా చేయాలనేది తమ దేశానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తమ జాతీయ సార్వభౌమాధికారానికి సంబంధించినదని తెలిపింది. చమురు ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించిన నిర్ణయాలు పూర్తిగా దేశం చేతిలోనే ఉంటాయని పేర్కొంది. చమురు సరఫరా చేయడానికి ముందు రష్యా తమ అనుమతి పొందాలని ఇతర దేశాలు చేసే ప్రకటనలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి డిమిత్రి బిరిచెవ్‌స్కీ తెలిపారు. ఇరాన్ యుద్ధం వేళ, రష్యా చమురు దిగుమతికి భారత్‌కు అమెరికా మినహాయింపు ఇచ్చిందనే వార్తల నేపథ్యంలో రష్యా నుంచి తాజా ప్రకటన రావడం గమనార్హం.

## ఉచిత విద్యుత్తు పై ప్రభుత్వానికి చేనేతలు కృతజ్ఞతలు



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . (నంది పత్రిక ):**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు ఉచితంగా ఏప్రిల్ ఒకటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భీమనపల్లె వెంకట సుబ్బయ్య ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు,11488 మరమగ్గాల యూనిట్ల వెరసి 1,04,488 మంది నేతన్న లకు ఈ ఉచిత విద్యుత్తు పథకం అమలవుతుందన్నారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 150 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు.ఇప్పటికే చేనేత పెన్షన్ల ద్వారా రాష్ట్రంలో 92,724 మంది మందికి ప్రతినెల 4000 రూపాయలు లబ్ధి చేపడుతుందని గుర్తు చేశారు.త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ కింద ప్రభుత్వ వాటా 8శాతం నుంచి 16% పెంచడం జరిగిందని,ఇందు కొరకు 5 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు.జాతీయ చేనేత అభివృద్ధి పథకం ద్వారా 38 కోట్ల 31 లక్షలతో ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా హర్ష వ్యక్తం చేసారు.ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద రాష్ట్రానికి 10 అవార్డులు వస్తే అందులో 4 అవార్డులు చేనేత రంగానికి దక్కటం కూటమి ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా తెలియజేస్తూ మరోసారి కూటమి ప్రభుత్వానికి చేనేత వర్గం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మాత్యులు మంత్రి నారా లోకేష్ బాబు కి, చేనేత మంత్రివర్యులు సవితమ్మ కి ఈ సందర్భంగా ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలియ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు చెన్నా వెంకటేశ్వర్లు పుత్త రామకృష్ణ గాజుల శంకర్ ప్రధాన కార్యదర్శి ఉద్దంటి వెంకట సతీష్ కార్యదర్శి గుద్దేటి వెంకటరామయ్య గాజుల బ్రహ్మయ్య చేపూరి మురళి చింతలపల్లె వాసు సాదు సూర్యనారాయణ మద్దాల మోహన్ సింగరి సురేష్ మరియు మహిళ సభ్యులు జింక రాజేశ్వరి కోటా నాగరత్నమ్మ శోభారాణి మరియుకుల బాంధవులు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఈనెల 9న జి.అబ్దుల్ ఖాదర్ సంతాప సభను జయప్రదం చేయండి: సిపిఐ




**బద్వేల్ ఏప్రిల్ 04నంది పత్రిక :** ఏప్రిల్ 9వ తారీఖున కామ్రేడ్ జి అబ్దుల్ ఖాదర్ సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వద్దమాను వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రజా సంఘాలకు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమ నిర్మాతలో ఒక్కరైనా జి అబ్దుల్ ఖాదర్ టైలరింగ్ చేసుకుంటూ ఉద్యమానికి ఆకర్షితులై, 1960లో పార్టీ సభ్యత్వం తీసుకొని, ఆనాటి నుండి ఒకవైపు కుటుంబ సమస్యలు, మరోవైపు ఉద్యమంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికులు, రైతుల కోసం, ముఖ్యంగా ప్రాజెక్టుల కోసం ఆమర నిరాహార దీక్షకు పూనుకొని కడప జిల్లా సిపిఐ ఉద్యమంలో ఒక మంచి కీలక నాయకుడిగా ఎదిగి 66 సంవత్సరాలు ఉద్యమంలో ఉంటూ, జైళ్లకు వెళ్లి, విశాలమైన హృదయంతో రేయనకా,పగలనకా, పార్టీ నిబంధన మేరకు ఏ పని అప్పచెపితే ఆ పని కోసం నిబద్ధతగా, నిజాయితీగా, కమ్యూనిస్టు ఖాదర్ గా పేరు తెచ్చుకొని మండల ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకొని 11 సంవత్సరాలు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుగా, ఉపసర్పంచిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన నాయకుడు కామ్రేడ్ జి అబ్దుల్ ఖాదర్ అన్నారు అలాంటి వారి ఆశయాల కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆ వైపు నడవాలని, ఈ నెల 9వ తారీకు గుజిల్లావ్యాప్తంగా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు, బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి పార్టీ సభ్యుడు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం వారు కోరారు ఈ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య గారు, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారు హాజరవుతున్నారని వారు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, ఆయన కుమారుడు షరీఫ్, కార్యవర్గ సభ్యులు జాకొబ్, చాంద్ తదితరులు పాల్గొన్నారు

# భూగర్భజలాల పెంపుదలకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్

**జలధార కార్యక్రమంతో నీటి భద్రతపై దృష్టి**

**శాస్త్రీయ మ్యాపింగ్‌తో నీటి వనరుల గుర్తింపు**

**జిల్లా నుంచి గ్రామ స్థాయికి కమిటీల ఏర్పాటు**

**సాగునీటి సంఘాల ద్వారా నీటి నిర్వహణ బలోపేతం**

**వేసవి పరిస్థితుల దృష్ట్యా నీటి సంరక్షణ చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్04(నంది పత్రిక):-** జిల్లాలో భూగర్భజలాల స్థాయిని పెంపొందించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన, శాస్త్రీయ మ్యాపింగ్, వర్షపు నీటి నిల్వ, కృత్రిమ రీఛార్జ్ చర్యలు మరియు ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమగ్ర ప్రణాళికలను అమలు చేయడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో భూగర్భజలాల పెంపుదలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో "జలధార" కార్యక్రమం "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్‌గా కార్యక్రమాన్ని అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హైడ్రోజియోలాజికల్ మ్యాపింగ్ ద్వారా భూగర్భ జలాశయాల స్థితిని అంచనా వేసి, సర్వే నంబర్ల వారీగా నీటి వనరులు, వాగులు, వంకలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. పనుల పురోగతిని ప్రతిరోజూ, ప్రతి వారం ఫోటోలతో సహా నివేదించాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని వాటర్ రిసోర్సెస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 261 సాగునీటి సంఘాలు ఉన్నాయని, వాటి ద్వారా నీటి వినియోగం, నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు.డోన్ నియోజకవర్గం పూర్తిగా వర్షాధారిత ప్రాంతం కావడంతో, భూగర్భజలాల స్థాయి పెంపుకు సాంకేతికంగా అనుకూలమైన పనులు చేపట్టాలని చెప్పారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కాలువల చివరి ప్రాంతం (టెయిల్ ఎండ్) కావడంతో, ఉపాధి హామీ పథకం



ద్వారా కాలువల పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూగర్భజలాల పెంపుదల కోసం చెక్ డ్యామ్‌లు, చెక్ వాల్స్, పర్కోలేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్స్, డగౌట్ పాండ్స్, కాంటూర్ ట్రెంచెస్, రాక్ ఫిల్ డ్యామ్స్ వంటి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని తెలిపారు. ఈ పనులకు నాబార్డ్, ఏపిడబ్ల్యూడీ వంటి సంస్థల ద్వారా ఆర్థిక సహకారం పొందే అవకాశముందని పేర్కొన్నారు. సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, యాప్ ద్వారా గ్రామ నీటి భద్రతా ప్రణాళికలు, బడ్జెట్లు సిద్ధం చేయాలని సూచించారు. పనులన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి, 'బిఫోర్' మరియు 'ఆఫ్టర్' ఫోటోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.వాటర్ రిసోర్సెస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయిలో సాంకేతిక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండలానికి బాధ్యతాయుత అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని చెప్పారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ, పశువులకు నీరు మరియు పచ్చగడ్డి లభ్యత, నీటి కుంటల అభివృద్ధి వంటి అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 16 నుండి 20 తేదీల మధ్య పనులకు సంబంధించిన అన్ని అనుమతులను పూర్తిచేసి, అనంతరం ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు చేపట్టిన పనులన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, జల్ శక్తి అభియాన్, ఉపాధి హామీ పథకం వంటి పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అన్ని శాఖల సమిష్టి కృషితో భూగర్భజలాల పెంపుదల సాధ్యమవుతుందని, దీని ద్వారా రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు.

# ఎఫ్ ఆర్ ఎస్ టైం ప్రకారం విధులు నిర్వహించచలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్

**కర్నూలు నంది పత్రిక....** ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు మలేరియా ల్యాబ్ టెక్నీషియన్స్ వారికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ అధ్యక్షత వహించి సమావేశము నిర్వహించి నారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 65 పరీక్షలు చేయాలని ప్రతిరోజు ఎఫ్ ఆర్ ఎస్ టైం ప్రకారం విధులు నిర్వహించాలని తెలిపారు. హెచ్ఐవి కి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలని మరియు వచ్చిన వారందరికీ ట్రీట్మెంట్ అందించాలని తెలిపారు మరియు పి ఐ డి అనగా పర్సనల్ ఐడెంటిఫికేషన్ డిజిట్స్ వారి డిజిటల్ నంబర్ మైంటైన్ చేయాలి అని తెలియజేశారు. మరియు ఎల్ ఫామ్ ను మూడు గంటల లోపల ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. టీబీకి సంబంధించి పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో ఎంటర్ చేయాలని తెలిపారు. మరియు మలేరియా కు పరీక్షలు 50% కలెక్షన్స్ ఖచ్చితంగా చేయాలి అని తెలిపారు. మరియు డెంగ్యు లక్షణాలు ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సర్వేలియాన్స్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి , డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ పాల్గొన్నారు.



## సన్‌రైజ్ జూనియర్ కళాశాల ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 04 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌రైజ్ జూనియర్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర కీలకమన్నారు . ఐఐటి–జెఈఈ , నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించేలా ఉత్తమ శిక్షణ అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. అలాగే సన్‌రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉత్తమ కోచింగ్ ప్రోగ్రామ్‌లను (ఐఐటీ జేఈఈ మైన్స్ /అడ్వాన్స్ , ఎఐఐఎమ్ఎస్ /నీట్ ) అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కళాశాల చైర్మన్ పరుచూరి శ్రీరాములు , డైరెక్టర్లు అనిల్ కుమార్ , శ్రీరాములు , కొండా రమేష్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్యాపిలిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు



**నంది పత్రిక -ప్యాపిలి** మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ తనదైన ముద్ర వేసిన సుజాతమ్మ పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పట్టణపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, టి. శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, ఖాజాపీర్, సుదర్శన్, కుమ్మరి సుధాకర్, కొంగణపల్లె మధు,నాగేంద్ర కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారు మాట్లాడుతూ కోట్ల సుజాతమ్మ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకురాలని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకునే గొప్ప మనసున్న వ్యక్తి అని వారు ప్రశంసించారు. ఆమె నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో పురోగతి సాధించిందని, భవిష్యత్తులో కూడా ఆమె ప్రజా సేవలో చురుగ్గా ఉంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాట సుంకులమ్మ ఆలయానికి వెళ్లి ఆమె 66వ జన్మదిన సందర్భంగా 66 టెంకాయలను కొట్టి ఆమె ఆయుఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు, గండికోట పెద్ద రామాంజనేయులు, బర్మా శ్రీధర్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, ఎస్ కె వలి, రాజారవి,రమేష్, ప్రతాప్ రెడ్డి, డిష్ శీను, పరమేశ,బాలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలల శిశువుకు అరుదైన గుండె సమస్య

# కిమ్స్ కడల్స్ కొండాపూర్ లో విజయవంతగా చికిత్స



**హైదరాబాద్, నంది పత్రిక....**రెండు నెలల శిశువుకు అరుదైన గుండె సమస్యకు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి పునర్జన్మ ప్రసాధించారు కిమ్స్ కడల్స్ కొండాపూర్ వైద్యులు. ఇందుకు సంబంధిచిన వివరాలను కిమ్స్ కడల్స్ కొండాపూర్ క్లినికల్ డైరెక్టర్, నియోనాటాలజీ మరియు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ హెడ్, సీనియర్ కన్సల్టెంట్ నియోనాటాలజీ మరియు పీడియాట్రిక్స్ డాక్టర్. అపర్ణ సి తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఈ శిశువు రెండు నెలల వయస్సులో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె వైఫల్య లక్షణాలతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడకు చేసిన పరీక్షల్లో గుండెలో రంధ్రం ఉందని తేలింది. పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డా. సుదీప్ వర్మ నిర్వహించిన ఎకోకార్డియోగ్రామ్‌లో ఏఆర్ సిఏపిఏ అనే అరుదైన లోపాన్ని గుర్తించారు. అంటే సాధారణంగా గుండెకు శుభ్రమైన రక్తాన్ని అందించే రక్తనాళం (కొరోనరీ ఆర్టరీ) ఒక ప్రత్యేక మార్గం (ఏఓర్టా) నుంచి రావాలి. కానీ ఈ చిన్నారిలో అది తప్పుగా ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళం (పల్మనరీ ఆర్టరీ) నుంచి వస్తోంది. తరువాత ఏఓర్టోగ్రామ్ ద్వారా దీనిని నిర్ధారించారు. అనంతరం చిన్నారికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేశాం.శస్త్రచికిత్సలో భాగంగా, రైట్ కొరోనరీ ఆర్టరీని పల్మనరీ ఆర్టరీ నుండి వేరు చేసి, ప్రత్యేక "హుడ్" టెక్నిక్ సహాయంతో ఏఓర్టాకు అనుసంధానం చేశారు. దీంతో గుండెకు సరైన ఆక్సిజన్‌తో కూడిన రక్త ప్రవాహం పునరుద్ధరించబడింది. శస్త్రచికిత్స అనంతరం రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు లో కావాల్సిన మందులు అందించాం. శస్త్రచికిత్స తరువాత శిశువును నీయోనేటల్ ఐసీయూలో ఉంచి వెంటిలేటర్ సపోర్ట్, ఇనోట్రోప్స్ సహాయం, అవసరమైన చోట పెరిటోనియల్ డయాలిసిస్ వంటి చికిత్సలు అందించాం. ఇంత చిన్న వయస్సు ఉన్న శిశువులపై గుండె శస్త్రచికిత్స చేయడం సవాలుతో కూడుకున్నదని. రక్తనాళాలు చాలా చిన్నగా ఉండటం, శరీర సామర్థ్యం పరిమితంగా ఉండటం, శస్త్రచికిత్స సమయంలో రక్త ప్రసరణ, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వంటి అంశాలు కష్టతరం. అయితే అన్ని సవాళ్లను అధిగమిస్తూ ఈ శస్త్రచికిత్స విజయవంతమై, ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా ఉండి నీయోనేటల్ ఐసీయూ నుండి డిశ్చార్జ్ చేశాం. ఈ శస్త్రచికిత్సలో సీనియర్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. అనిల్, కార్డియాక్ అనస్థీషియాలజిస్ట్ డా. నాగరాజన్, డా. సి. అపర్ణ (క్లినికల్ డైరెక్టర్) నేతృత్వంలోని నీయోనటాలజీ బృందం డా. విశ్వనాథ్, డా. అమిత్, డా. ఇషిత, డా. రాజశేఖర్, ఈ కేసులో కీలక పాత్ర పోషించారు. ఏఆర్ సిఏపిఏ అనేది చాలా అరుదైన గుండె లోపం (సుమారు 0.25% కేసుల్లో మాత్రమే కనిపిస్తుంది). ఇది తీవ్రమైన సందర్భాల్లో ఆకస్మిక శిశు మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంది. ఈ ఘటన ద్వారా పుట్టుకతో వచ్చే గుండె లోపాలను త్వరగా గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది. ఆధునిక నీయోనటల్ కార్డియాక్ కేర్ సౌకర్యాలు అందుబాటులో ఉండటం వల్ల ఇలాంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో చిన్నారుల ప్రాణాలు కాపాడవచ్చని డా. అపర్ణ తెలిపారు.

# ఎంబిబిఎస్ ఫైనల్ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేసిన వైస్ ఛాన్స్ లర్..





**కర్నూలు నంది పత్రిక....** రాష్ట్రవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీల్లో ఫైనల్ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ... యూనివర్సిటీ పరీక్షలన్నీ పకడ్బంధింగా నిర్వహిస్తున్నామని వాటికి మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మరియు ఎటువంటి చిన్న పొరపాట్ల కు కూడా అవకాశం లేకుండా ఉండేందుకు ఆకస్మిక తనిఖీలను చేస్తున్నామని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ పార్ట్ 2 పరీక్షలు జరుగుతున్న కేంద్రం వద్దకు నేరుగా వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సంతృప్తికరంగా ఉందని మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీల్లో జరుగుతున్న ఫైనలియర్ పార్ట్ 2 పరీక్షలను యూనివర్సిటీ నుంచి ప్రత్యేక బృందాలు ఆకస్మికంగా తనిఖీ ప్రక్రియను ప్రారంభించామని ఆయన తెలిపారు. గురువారం విజయవాడలోని ఒక మెడికల్ కాలేజీలో పరీక్షలను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో రిజిస్ట్రార్ కూడా పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని తెలిపారు. పరీక్షలలో విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ చేసిన వారిని రెండు సంవత్సరాలు వరకు డీబార్ చేస్తామని కావున విద్యార్థులు కష్టపడి చదవాలని ఎటువంటి ప్రలోభాల వైపు వెళ్ళవద్దని సూచించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైద్య విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిందని మెడికల్ కాలేజీలోని అన్ని పరీక్షల నిర్వహణ తీరును యూనివర్సిటీ నుంచి లైవ్ వెబ్ కాస్ట్ ద్వారా ప్రత్యేక అధికారులు నిరంతరం గమనిస్తున్నారనీ తెలిపారు. కేవలం మెడికల్ విద్యార్థులే కాక యూనివర్సిటీ ద్వారా నిర్వహించే అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరోవైపు యూనివర్సిటీ విద్యార్థులను అకాడమిక్ యాక్టివిటీ మరింతగా మెరుగుపరుస్తూ రీసెర్చ్ ఆక్టివిటీ వైపు అదేవిధంగా క్రీడలు సాంస్కృతి రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు అనేక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ పరీక్షల నిర్వహణ తీరును ఏర్పాట్లను వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా 90 శాతం పూర్తయిన లెక్చరర్ గ్యాలరీ గురించి వైస్ ఛాన్స్ లకు వివరించడం జరిగింది. గ్యాలరీ నిర్మాణం పూర్తయిందని కేవలం ఎలక్ట్రిఫికేషన్ ఇంటర్నల్ గా సౌండ్ సిస్టం వాటి పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని పూర్తి చేసి కాలేజీ కనిపిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని విసికి తెలిపారు. పెండింగ్ పనులపై త్వరలో నిర్ణయాలు తీసుకుంటామనీ విసి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింధియా శుభప్రద, యూనివర్సిటీ స్పెషల్ అబ్జర్వర్ ప్రొఫెసర్ రంగయ్య , పరీక్షల చీఫ్ సూపరెండెంట్ ప్రొఫెసర్ రాజేష్ పరీక్ష నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులని ఎస్సీలుగా గుర్తించాల్సిందే డి హెచ్ పి ఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్...




**కర్నూలు నంది పత్రిక.....**దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన ఎస్టియు భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ సీనియర్ న్యాయవాది వై. జయరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బి.క్రాంతి నాయుడు క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు బి. జాషువా దానియల్ సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునియప్ప సిపిఎం పార్టీ జిల్లా నాయకులు విజయలు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 'దేశంలో షెడ్యూల్డ్ కులాల వారందరినీ ఒకే సమూలంగా పరిగణించాలి' అనే ప్రతిపాదన చేశారన్నారు. 1936లో రూపొందించిన జాబితాను దేశ అధ్యక్షుడి చేత 1950లో చట్టబద్ధం చేయాలని, దాని మార్పులు చేర్పులు చేసి అధికారం మాత్రమే పార్లమెంట్కు ఉండాలని ప్రతిపాదించారన్నారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ అధికరణలు 341. 342 లను రూపొందించారన్నారు. ఆ జాబితాను తయారు చేసే అధికారం పార్లమెంటుకు ఇస్తే దానికి సుదీర్ఘకాలం పడుతుందని భావించిందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం పాటించిన పద్ధతినే కొనసాగిస్తూ 1950 నాటికి షెడ్యూల్ కులాల జాబితాను రూపొందించింది అన్నారు. కానీ 1956లో సిక్కు మతంలో ఉన్న దళితులను షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చారన్నారు. 1990లో బౌద్ధం స్వీకరించిన వారిలోనూ కులాలు వివక్షత ఉందని గుర్తించి పార్లమెంటు సవరణ ద్వారా షెడ్యూలు కులాల జాబితాలో ఈ రెండు సవరణలు ఏమి చెబుతున్నాయి? మానవ గౌరవానికి చాలా మెరుగైన స్థానం ఇచ్చిన సిక్కుమతం, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆవిర్భవించిన బౌద్ధం కూడా కుల వ్యవస్థ నుంచి తప్పించుకోలేకపోయాయి. వాటిలో ఉన్న వారిని కూడా షెడ్యూల్ కులాలుగా గుర్తించడం ద్వారా, రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ఇచ్చే ప్రత్యేక రక్షణలో వారికి అందించే ప్రయత్నం జరిగిందన్నారు. అంటే మతం మార్చే కులం పోదు అనే సత్యాన్ని ప్రభుత్వాలు ఇప్పటికే అంగీకరించాయి అని వారన్నారు. కానీ హిందూ మతం నుంచి మారి క్రైస్తవ, ఇస్లాం మతాలు స్వీకరించిన వారి కులాల గుర్తింపు మాత్రం అంతరించిపోతుందని నమ్మ మంటుంది న్యాయస్థానం! కానీ వాస్తవం వేరు క్రైస్తవం స్వీకరించిన వారిని వారి కులాలు వెంటాడుతూనే ఉన్నాయి అన్నారు. క్రైస్తవంలోకి మారిన అగ్ర కులస్తులు అక్కడ పెత్తనం వివక్షతను ప్రదర్శిస్తుదన్నారు. మతంలోనే కులాదారిత వివక్షత ఉంటే, ఆ మతంలోకి మారిన వారి పట్ల ఆధిపత్య కులాలు చూపే వివేక్షత గురించి చెప్పనక్కర్లేదన్నారు. మతానికి, జెండర్ కు,పుట్టుకకు,కులానికి అతీతంగా వివక్షతకు వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు అధికరణ 15(1)లో ఉన్న తర్వాత చట్టం ముందు సమానత్వం అనే భావన 14 అధికరణలో ఉన్న తర్వాత క్రైస్తవంలోకి మారిన వారికి కులం లేదు కాబట్టి – ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు నిరోధక చట్టం ద్వారా రక్షణకు అర్హులు కారు అనడం రాజ్యాంగానికి తప్పుడు వ్యాఖ్యానం చేయడమే అన్నారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్న ఏ చట్టమైన చెల్లుబాటు కాదని అధికరణ 13 (1) ఉంటుంది 1950 జాబితాలో ఉన్న షెడ్యూల్ కులాల గుర్తింపు ద్వారా అతి కొద్ది మందికి రాజకీయ ప్రాధాన్యత వహించే అవకాశాలు వస్తున్నాయని వారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన హక్కులు రావచ్చు. కానీ మతం మారిన వారు కులం పేరుతో జరిగే అవమానాలు నుంచి కుల దౌర్జన్యాలు వివక్షత నుంచి సమాన రక్షణ కూడా వారి ప్రాథమిక హక్కు అని వారన్నారు. హిందూమతంలో ఉంటేనే షెడ్యూల్ కులాలకు గుర్తింపు. తద్వారా వివక్ష కు వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ ఉంటుందని వాదన రాజ్యాంగ నైతికతను ప్రతిబింబించడం లేదన్నారు. సమాజం పాటిస్తున్న వివక్షలలో కుల వివక్ష ఒక ప్రధాన రూపం అన్నారు. షెడ్యూల్ కులం గుర్తింపు ద్వారా, వ్యవస్థీకృతమైన వివక్ష పోవాలన్నారు. వారికి ప్రత్యేక రక్షణ ఉండాలి అది హిందూ మతంలో ఉన్నందుకు తాయిలంలాగా భావించడం రాజ్యాంగ న్యాయం అనిపించుకోదన్నారు. క్రైస్తవంలో కులం లేదు కాబట్టి వివక్షత లేదనడం అన్యమన్నారు. ఇది సామాజిక పునాదుల్లో లోతుగా వేళ్లను కొని.విస్తరించి ఉన్న సాంఘిక వివక్ష రూపాలను చూడనట్లు నటించడమేనన్నారు. వర్తమాన రాజకీయాలలో ముస్లింలకు క్రైస్తవులకు ఉన్న స్థానం రోజురోజుకు దిగజారిపోతుందన్నారు. ఈ తీర్పు ప్రస్తుత సామాజిక రాజకీయ శైలికి అనుగుణంగా ఉందన్నారు.బాధితులకు అండగా నిలవగలిగే రాజ్యాంగ నైతికతకు అనుగుణంగా మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు రిప్యుటేషన్ వేయాలని చెప్పేసి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేయాలని చెప్పి సోమవారం అన్ని దళిత. ప్రజా సంఘాలు.రాజకీయ పార్టీలను కలుపుకొని ధర్నా కార్యక్రమం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎంజీ కృష్ణ వైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు ఆర్టిఐ నాయకులు ఎన్. కే.జయన్న డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు ప్రజా చైతన్య పార్టీ నాయకులు క్రాంతికుమార్. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు పాస్టర్ బుగ్గల జాన్ . డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు సి.కుమార్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వెంటనే రాజీనామా చేయాలి::

## వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్




**కర్నూలు నందిపత్రిక** కోడుమూరు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైయస్ఆర్‌సీపీ నేతల పూజలు కళంకితుడైన టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడును వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ డిమాండ్ చేశారు. పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు కోడుమూరు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైయస్ఆర్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ..తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహార శైలి పూర్తిగా అభ్యంతరకరంగా మారిందని ఆయన విమర్శించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా జరుగుతున్న పరిణామాలపై ప్రజల్లో తీవ్ర ఆవేదన ఉందని పేర్కొన్నారు. హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు భంగం కలిగించే విధంగా టీటీడీ వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఇలాంటి పరిస్థితుల్లో బి.ఆర్. నాయుడు తన పదవిలో కొనసాగడం సమంజసం కాదని, వెంటనే రాజీనామా చేయాలని డాక్టర్ సతీష్ డిమాండ్ చేశారు. టీటీడీ వంటి పవిత్ర సంస్థలో బాధ్యతలు చేపట్టిన వ్యక్తి ఆచరణలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని తేలికగా తీసుకోకుండా వెంటనే స్పందించి, తిరుమల పవిత్రతను కాపాడే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ టీటీడీ పరిపాలనలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల కన్వీనర్లు మోహన్ బాబు, రామాంజనేయులు, ఆబేలు, జిల్లా కార్యదర్శి శివ రాముడు, కోడుమూరు నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, టీచర్స్ విభాగం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దివాకర్ రెడ్డి, కొండారెడ్డి, ఎంపీటీసీ సుబ్బన్న, దౌలత్, నాగరాజు, భాష, సుంకన్న, రామరాజు, రాజగోపాల్, నజీర్ అహ్మద్, నాగ శేషయ్య, రంగనాయుడు, మద్దిలేటి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 21 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీల పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమించారు. మండలంలోని శ్రీరంగపురం, డి.కొట్టాల, కొండమాయపల్లి, ఎల్లవత్తుల, బీరవోలు గ్రామాలకు ఎంపీడీవో ఎన్. భాగ్యలక్ష్మి ని, పేరూరు, ఎర్రగుడిదిన్నె, చిన్నకంబలూరు, పెద్దకంబలూరు, ముత్తులూరు గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డిని, మందలూరు, చందలూరు గ్రామాలకు వ్యవసాయ అధికారి జి. సుమతిని నియమించారు. అలాగే ఆర్.నాగులవరం, రుద్రవరం, టి.లింగందిన్నె గ్రామాలకు వెటర్నరీ ఏడీ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్‌ను చిలకలూరు, కోటకొండ గ్రామాలకు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్‌ను; మరియు నరసాపురం, చిత్రేనిపల్లె, హరినగరం, ఆలమూరు గ్రామాలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఆర్. నాగప్రసన్నను ప్రత్యేక అధికారులుగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేటి నుండి ఈ అధికారులు ఆయా పంచాయతీల అభివృద్ధి పనులను మరియు పరిపాలనను పర్యవేక్షించనున్నారు.

# వృషభములకు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు.

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో క్రైస్తవ సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే – ఈస్టర్ పండుగ శుభ సందర్భంగా ఏప్రిల్ 5 మరియు 6 తేదీల్లో భారీ ఎత్తున రాష్ట్ర స్థాయి ఎద్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5న ఆరు పండ్ల లోపు ఎద్ల విభాగం పోటీలు, ఏప్రిల్ 6న రాష్ట్ర స్థాయి వృషభ రాజములకు న్యూ కేటగిరీ విభాగంలో పోటీలు జరుగుతాయని, విజేతలకు మొదటి బహుమతిగా గరిష్టంగా రూ. 60,000 వరకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ క్రీడా సంబరాల్లో భాగంగా ఏప్రిల్ 5వ తేదీ రాత్రి పట్టాభిరామ మరియు శ్రీ పావన లక్ష్మీనరసింహ కోలాటం బృందాలచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని, పోటీలకు విచ్చేసే వారందరికీ రెండు రోజుల పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొంటూ ఆసక్తి గలవారు 9949787390, 8331848918 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# ప్యాపిలి మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడిగా శివ కేశవ్ నియామకం



**నందిపత్రిక -ప్యాపిలి** నంద్యాల జిల్లా ప్యాపిలి మండల భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చురుకైన యువ నాయకుడు శివ కేశవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా నాయకత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు శిలివేరి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్, ప్యాపిలి మండల అధ్యక్షులు కే.బి. దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కే.సి. మద్దిలేటి సంయుక్త సూచనలు, పర్యవేక్షణలో శివ కేశవ్‌ను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**లక్ష్యం – పార్టీ బలోపేతం:** ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శివ కేశవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్షేమ పథకాల ప్రచారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు చేరువ చేస్తాను.యువత భాగస్వామ్యం: మండలంలోని యువతను సంఘటితం చేసి, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తాను.పార్టీ బలోపేతం: రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. శివ కేశవ్ నియామకం పట్ల ప్యాపిలి మండల బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. యువ నాయకత్వం రాకతో మండలంలో పార్టీ మరింత పుంజుకుంటుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అమరావతి రాజధానితో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

## రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించిన ప్రభుత్వం కర్నూలు జిల్లా ప్రాజెక్టులు సంగతి ఏంటి..? కర్నూలు కి ఇస్తాం అన్న హై కోర్టు బెంచ్ ఏమైంది..?

**కర్నూలు నందిపత్రిక** రాష్ట్రానికి అమరావతి రాజధానితో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు సమక్షంలో సాంబశివుడు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన రాష్ట్రము లో సుమారుగా 11 లక్షల కోట్ల అప్పు అయింది. మన దేశం లో 150 లక్షల కోట్ల అప్పు అయింది 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పాలన చేస్తే కేవలం 50 లక్షల కోట్లు అపుచ్చేసింది. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం 150 లక్షల కోట్ల అప్పు చేసింది. మా కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రాజెక్టులు కట్టాము, రైల్వే జోన్లు ఇచ్చాము. ఎయిర్పోర్టులు నిర్మించాము యల్ ఐ సి ఆఫీస్ లను నిర్మించాము హాస్పిటల్ లు నిర్మించాము ప్రతి ఒక్క విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంది ఇప్పుడు ఉన్న పార్టీలు ఏమి చేయలేదు 12 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం వచ్చింది ఏమి చేసింది నరేంద్ర మోదీ 2014 లో గెలిచాడు కానీ నోట్ల రద్దు అని చెప్పాడు మన దేశము ఆర్థికంగా క్రుంగ దీశాడు. రెండు వేల నోట్లు రద్దుతో బిద ప్రజలే ఉన్నారు. కానీ యే నాయకుడు కానీ యే అధికారులు కానీ బ్యాంక్ ల దగ్గర నిలబడలేదు. బ్యాంక్ ల చుట్టు తిరిగి తిరిగి బిద ప్రజలు అలసి పోయారు. జియస్టి లు తెచ్చారు ప్రజల రక్తం పీల్చారు. జియస్టి పేరుతో మళ్ళీ జియస్టి తగ్గించాము అని సంబరాలు చేశారు. జియస్టి పేరుతో ప్రజలను హింసించి సంబరాలు చేసు కున్నారు. బిజెపి నాయకులను చంద్రబాబు నాయుడు తిట్టాడు ఒకప్పుడు, జగన్ మోదీ ని తిట్టాడు వీరు అందరు కలిసి మన దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు తెస్తాము అన్ని చెప్పారు ఇంతవరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు. పోలవరం ప్రాజెక్ట్ వస్తే మా ఆంధ్ర రాష్ట్రము అభివృధి బాటలో పొలాలు సస్య శ్యామలం అవుతాయి. పోలవరం పాజెక్ట్ తెచ్చారా ఇంత వరకు తేలేదు. చంద్రబాబు నాయుడు వెదవతి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఇంతవరకు పట్టించుకోలేదు. ఆర్డీయస్ కాలువ కట్టించి కోడుమూరు నియోజకవర్గం గుండ్రేవుల ప్రాజెక్టు డ్యామ్ తీసుకోని డ్యామ్ నిర్మించి పొలాలకు నీరు ఇస్తామన్నారు ఇప్పటి వరకు ఇవ్వలేదు. మా నియోజకవర్గ ప్రజలు వలసలు వెళ్తున్నారు పక్క రాష్ట్రాలకు వలసలకు వెళ్లి ఆలూరు లో మీటింగ్ కు వెళ్తే ప్రజలు చంద్రబాబు ని నమ్మి మేము ఓటు వేస్తే మాకు వలసల సమస్యనే తీర్చలేదు అని చెప్తున్నారు. నిరుద్యోగ భృతి అన్నారు ఇప్పటి వరకు ఇవ్వలేదు, మహిళ శక్తి అన్నారు. మహిళకు నెలకు 1500 రూపాయలు అన్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. విద్యార్థులకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు విద్యార్థుల బ్యాంక్ ఖాతాలో వేస్తాము అన్నారు ఇప్పటి వరకు ఇవ్వలేదనీ సాంబశివుడు తెలియజేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు మాట్లాడుతూ నేడు రాష్ట్రమంతా కూడా అమరావతి సంబరాలు చూస్తా ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ కూడా అమరావతి రాజధాని కి మద్దతు పలికింది తెలుపుతూనే కొన్ని కీలకమైన అంశాలను మా రాష్ట ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ లేవనెత్తడం జరిగింది. కానీ అవి మాత్రం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విస్మరించారు. ఈ రాష్ట్రానికి 2014 లో పునర్విభజన చట్టం తెచ్చినప్పుడు విభజన చట్టంలోని ప్రత్యేక హోదా ఈ రాష్ట్రానికి అవసరం అని ఆరోజు చెప్పడం జరిగింది. ఒక్క ప్రాంతం అందరికి కూడా అనుకూలముగా ఉండే ఒక ప్రాంతాన్ని రాజధానిగా ఎన్నో అంశాలను ప్రశ్నవిస్తూ కాంగ్రెస్ పార్టీ పునర్విభజన చేపట్టడం జరిగింది. రాష్ట్ర పునర్విభజన ఒక్క కాంగ్రెస్ పార్టీ పైనే దొబ్బుతున్నారని కానీ ఆరోజు అన్ని పార్టీలు లెటర్లు ఇచ్చాయని. నేటికీ బూచిగా చూపిస్తావుంటే రాష్ట్ర విభజన అనేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కాదు అన్ని పార్టీల లెటర్లతోనే ఆరోజు విభజన జరిగిందని ఈరోజు మీరు అందరు చూడొచ్చు ఆరోజు మద్దతు తెలిపితేనే కాంగ్రెస్ పార్టీ ప్రజల యొక్క విశ్వాసనీయతను మనమందరం గౌరవించాల ప్రజలు కోరుకుంటున్నపుడు ప్రజల కోసం మనము ఇవ్వాలి అని ఆరోజు మేనిఫెస్టోలో తెలంగాణ ఇచ్చాము కాబట్టి ఆరోజు చేయడం జరిగిందని క్రాంతి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రియాజుద్దీన్, చిన్న నరసింహులు, మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు కే రాఘవేంద్ర రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.




# మహానంది మండలంలో ప్రత్యేక అధికారులు నియామకం



**మహానంది ఏప్రిల్ 04 (నంది పత్రిక):-** మహానంది మండలం లోని గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.అబ్బీపురం, బుక్కాపురం గ్రామాలకు - డిప్యూటీ ఎంపీడీవో సంజీవకుమార్, అల్లినగరం,తిమ్మాపురం - ఎంపీడీవో మహబూబ్ దౌలా, గాజులపల్లె-డాక్టర్ శివానంద్, గోపవరం, మహానంది-తహశీల్దార్ రమాదేవి, బొల్లవరం,మసీదుపురం - వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి,నందిపల్లె, సీతారామపురం - ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈఈ పవన్ కుమార్,ఆర్.ఎస్ గాజులపల్లి,తమ్మడపల్లె - డిప్యూటీ ఎంపీడీవో భార్గవిలత ను నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. వీరు ఆయా గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

# సర్పంచ్ షబ్బీర్ ను సన్మానంతో ముంచెత్తిన గ్రామస్తులు





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 4 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ షబ్బీర్ పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా గ్రామస్తులు నాయకులు సన్మానంతో ముంచేశారు. శనివారం సాయంత్రం సచివాలయ ప్రాంతంలో జరిగిన ఒక సమావేశంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా గ్రామస్తులు రైతులు అధికార యంత్రాంగం షబ్బీర్ను ఘనంగా సన్మానించారు. సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు షబ్బీర్ ను ఘనంగా సత్కరించారు. తన ఐదేళ్ల పదవీకాలంలో పనిచేసిన వాటర్ వరకు సిబ్బందిని హరిత రాయ బారులను, అంగన్వాడీ కార్యకర్తలను కూడా పూలమాలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ షబ్బీర్ తన ఐదేళ్ల పదవి కాలంలో పార్టీలకతీతంగా గ్రామంలో ఎనలేని అభివృద్ధి చేశారని కీర్తించారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా పార్నపల్లి గ్రామ అభివృద్ధి విషయంలో కృషి చేశారని, గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన కర్త అయిన సర్పంచ్ షబ్బీర్ మాట్లాడుతూ పార్లపల్లి గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దివంగత నేత కడిపి రెడ్డి ప్రతాపరెడ్డి సహాయ సహకారంతో తనకు గ్రామ సర్పంచ్ పదవి వరించిందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో గ్రామంలో 10 బోర్లు వేయించడం జరిగిందని శిల్పానగర్ ఆంజనేయ స్వామి ప్రాంతాలలో రోడ్లు వేయించడం జరిగిందని అంగన్వాడి భవనంతో పాటు సచివాలయ నిర్మాణం కూడా తన హయాంలోనే నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అందరి నాయకుల సహకారం అధికారుల ప్రోత్సాహంతోనే గ్రామంలో అభివృద్ధి పనులను చేయడం జరిగిందని అన్నారు. పార్నపల్లి గ్రామానికి ఉత్తమ పంచాయతీ అవార్డు ఎప్పుడో రావాల్సి ఉందని, ఈ విషయంపై ఎవరు సహకరించలేదన్నారు. సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్రాముడు,ఇర్ఫాన్, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఘనంగా టిడిపి యువనేత మారుతి నాయుడు జన్మదిన వేడుకలు



**నంది పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 4** ఆదోనిలో టిడిపి యువ నేత మారుతినాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా తన కార్యాలయంలో శుక్రవారం జరిగాయి ఈ జన్మదినం వేడుకలకు టిడిపి అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మారుతి నాయుడు జన్మ శుభాకాంక్షలు సందర్భంగా వివిధ మతాలు పెద్దలు ప్రార్థన చేసి ఆరోగ్య ఐశ్వర్యాలు ఉండాలని ఆయన ఉన్నత శిఖరాలు ఎదగాలని అలాగే రాజకీయంగా ఎదగాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు అనంతరం కార్యకర్తలు అభిమానులు భారీ గజమాలలతో శాలువులతో ఆయనను సన్మానించారు అభిమానులు టిడిపి కార్యకర్తలు మాట్లాడుతూ మా అభిమాన టిడిపి యూత్ లీడర్స్ మారుతి నాయుడు అన్న ఆరోగ్యంగా రాజకీయపరంగా ఎదగాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆదోని టిడిపి మాజీ ఎమ్మెల్యే మీనాసాడు, భూపాల్ చౌదరి, జనసేన పార్టీ ఇన్చార్జ్ మల్లప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప మార్కెట్ యార్డ్ చైర్మన్, మరియు వివిధ టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# రుద్రవరం కొండల్లో కన్నుల పండువగా శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం





**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక):** రుద్రవరం మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి మరియు నాగప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. పరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ విదియ నాడు స్వాతి నక్షత్రయుక్త శుభ ముహూర్తాన ఆలయ సేవకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం నుండే గణపతి పూజ, పుణ్యాహవచనములతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివార్లకు పంచామృతాభిషేకములు, కలశ స్థాపన నిర్వహించిన అనంతరం లోక కళ్యాణార్థం గణపతి, సుదర్శన, మహాలక్ష్మి హోమాలతో పాటు నవగ్రహ హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి, మహా పూర్ణాహుతి మరియు మంగళహారతులు సమర్పించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవం సందర్భంగా రుద్రవరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం గ్రామస్తుల సహకారంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వివిధ భజన బృందాలచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. నల్లమల కొండల్లో వెలసిన నరసింహస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులతో అటవీ ప్రాంతం గోవింద నామస్మరణతో మారుమోగింది.



# బడ్జెట్ 2026-27 అవగాహన సదస్సులో పాల్గొన్న ఏపీ సీడ్స్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి




**నందిపత్రిక -డోన్** నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బడ్జెట్ 2026-2027 అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రముఖుల భాగస్వామ్యం** ఈ సదస్సులో మంత్రులతో పాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, ఏపీ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్య సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం క్షేత్రస్థాయిలో బడ్జెట్ లక్ష్యాలను వివరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో విత్తన అభివృద్ధి మరియు రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపుల ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు."ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ కేటాయింపులు, అమలు తీరు జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# ప్రశాంతంగా మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక):** రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. నంద్యాల పంచాయతీ డివిజనల్ అధికారి రాంబాబు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఇంచార్జ్ ఈవో వడ్డె రామకృష్ణ, కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. వారపు సంత మార్కెట్ కు సంబంధించి అన్నల దాసు చంటి రూ 9, 21000 దినసరి మార్కెట్కు సంబంధించి బైరి బ్రహ్మం రూ 4,21000 కబేల మార్కెట్ సంబంధించి ముద్దాసు కర్రెన్న రూ 10,000 పాట పాడి దక్కించుకున్నారు. మొత్తం పంచాయతీకి రూ13,52000 ఆదాయం వచ్చింది. వేలం పాటలు ప్రశాంతంగా జరగడానికి ఎస్సై జయప్ప, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

# గౌరు జనార్ధన్ రెడ్డి, సనాతని ల వివాహా రిసెప్షన్ లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక...** నూతనంగా వివాహం చేసుకున్న పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరితా రెడ్డి వెంకట రెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి , అనపర్తి ఎం.ఎల్.ఏ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె సనాతనిలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.. పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఈ నెల రెండవ తేదీన జరిగిన వివాహానికి హాజరు కాలేకపోయిన ఆయన.. నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ని ఎం.ఎల్.ఏ గౌరు చరితా నివాసంలో జరిగిన వివాహ రిసెప్సన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువారులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు...



# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర.

**వైద్యాధికారికి ప్రేమపూర్వక వీడ్కోలు.**
**నాలుగేళ్ల నిరంతర సేవలు..**
**ఆప్యాయతను పంచుతూ ఉన్నత చదువుల వైపు అడుగులు.....**



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక) ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ట్రైబల్) ప్రధాన వైద్యాధికారిగా సేవలందిస్తున్న డాక్టర్ అమర్నాథ్ రెడ్డికి స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆప్తమాలజీ (కంటి వైద్యం) విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆయన శనివారం తన బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు... గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ఆలమూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు. గిరిజన ప్రాంతమైన ఇక్కడ ఆయన అంకితభావంతో, కచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారు. వైద్యం కోసం వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని నింపేవారు. ఆయన సేవాతత్పరతకు చుట్టుపక్కల పల్లె ప్రజల నుండి విశేషమైన ప్రేమాభిమానాలు లభించాయి. ఒక ప్రభుత్వ వైద్యుడిగా రోగుల పట్ల ఆయన చూపిన శ్రద్ధ అందరికీ ఆదర్శప్రాయం అని పలువురు కొనియాడారు... ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్న డాక్టర్ అమర్నాథ్ రెడ్డిని శనివారం ఆసుపత్రి సిబ్బంది, ఆలమూరు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కంటి వైద్య నిపుణుడిగా ఆయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరింత మందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ తమ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోండి






**గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను ముందుగానే పరిష్కరించాలి**
**జిల్లా ఇంచార్జి మంత్రి / రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 04(నంది పత్రిక):- జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన బడ్జెట్ అవుట్‌రీచ్ 202627 కార్యక్రమం అనంతరం, వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న బోర్‌వెల్స్‌కు తప్పనిసరిగా జియో-మ్యాపింగ్ చేయాలని, అలాగే మరమ్మతు చేయగలిగేవి, చేయలేనివి ఎంతమేర ఉన్నాయో వివరాలు సేకరించాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ జూనియర్ ఇంజనీర్లు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచార మాధ్యమాల్లో వెలువడే త్రాగునీటి సమస్యలపై వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే అవసరాన్ని బట్టి డీఎంఎఫ్ నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





నందిపత్రిక -డోన్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికీ చేరవేయడమే తన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని 32వ వార్డు శ్రీనివాస నగర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రచ్చబండ, కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీనివాస నగర్ వాసులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. కాలనీలోని వీధి వీధినా పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, అంతర్గత రోడ్ల నిర్మాణం, పెన్షన్లు, విద్యుత్ ఆరోగ్య సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.


**సమస్యల పరిష్కారానికి భరోసా** ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోట్లకాలనీలో ఎన్నాళ్ళుగానో పెండింగ్‌లో ఉన్న రోడ్డు కరెంట్ డీపీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనివల్ల దాదాపు 600 కుటుంబాలకు ఊరట లభించనుంది.


**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత** శ్రీనివాస నగర్ కాలనీ ప్రజల అవసరాలు నాకు తెలుసని ఇక్కడి రోడ్డు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. చిన్నపాటి పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తాం."

**కాలనీ వాసుల హర్షం** ఏళ్ల తరబడి వేధిస్తున్న రోడ్డు మరియు విద్యుత్ సమస్యలను పరిష్కరించినందుకు శ్రీనివాస నగర్ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలను ఓపికగా విని, అక్కడికక్కడే అధికారులకు దిశానిర్దేశం చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, అర్జున్ రెడ్డి, ఓబులాపురం శేసిరెడ్డి,రాఘవేంద్ర గౌడ్,శేషుపణి గౌడ్, లక్ష్మీనారాయణ యాదవ్ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం: ప్రిన్సిపాల్




మహానంది, ఏప్రిల్ 04 (నంది పత్రిక):- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 2, 4 తేదీలలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలను ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం క్రీడల విభాగంలో విద్యార్థులు తమ శారీరక దృఢత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని చాటగా, సాంస్కృతిక విభాగంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమం ముగింపులో పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతుల అందజేసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# అమరావతికి పార్లమెంట్ పచ్చజెండా:

**రాజధాని పునర్నిర్మాణానికి చట్టబద్ధమైన గ్యారెంటీ..**
**ఇది ఆంధ్రుల గెలుపు: ఎమ్మెల్యే కోట్ల**

నంది పత్రిక – డోన్ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఎదురులేకుండా పోయింది. విభజన చట్ట సవరణ బిల్లు పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి తన ఆనందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, అమరావతిపై ఉన్న అనిశ్చితికి పార్లమెంట్ సాక్షిగా తెరపడిందని హర్షం వ్యక్తం చేశారు. "అమరావతి కేవలం ఇటుకలు, సిమెంట్ కట్టడం కాదు.. అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఎన్నో పోరాటాలు, త్యాగాల తర్వాత నేడు అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రతి ఒక్క ఆంధ్రుడి విజయం" అని ఆయన కొనియాడారు. చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయి. రాజధాని నిర్మాణం ఊపందుకోవడంతో వేలాదిమంది యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రాజధాని అభివృద్ధితో పాటు డోన్ వంటి ప్రాంతాలకు కూడా రవాణా, పారిశ్రామిక రంగాలు విస్తరిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. **ఐక్యతే మన బలం** పార్లమెంట్‌లో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలపడం మన ఐక్యతకు నిదర్శనమని కోట్ల పేర్కొన్నారు. విభజన చట్టంలోని లోపాలను సవరించి అమరావతికి భద్రత కల్పించడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, ఓబులాపురం శేసిరెడ్డి, శేష్ఫణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.**
**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**



కర్నూలు నంది పత్రిక..... ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఏప్రిల్ 3 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**ఈ క్రింది విధంగా** ఓవర్ స్పీడ్ చేసిన 2,299 మంది పై , హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 2,072 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 567 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 2,236 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 4,318 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఘనంగా క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు




రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 04 (నంది పత్రిక): రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన 'స్పోర్ట్స్ & కల్చరల్ వీక్' వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల శారీరక దృఢత్వం, జట్టు భావనను పెంపొందించే లక్ష్యంతో పీడీ శ్రీనివాసుల పర్యవేక్షణలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్ రజినీ మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో తమ సాంస్కృతిక ప్రతిభను చాటారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విజయవంతమైన ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా సూచించారు.



# దళితుల పై అగ్రవర్ణాల గూండాల దాడి పట్టించుకోని పోలీసులు



కుప్పం, (నంది పత్రిక) ఏప్రిల్ 4 : కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, నంజంపేట గ్రామం లో చిన్నపిల్లల గొడవలు వలన, అదే ఆసరాగా తీసుకున్న అగ్రకుల గుండాలు అదే గ్రామానికి చెందిన ఉమాశంకర్, గిరిప్రసాద్ , బాలాజీ ఆచారి, ప్రకాష్ నాయుడు, సూరప్ప నాయుడు, శ్రీ రామ్, ప్రవీణ్, యశ్వంత్ ఇంకా వారి కుటుంబానికి చెందిన దాదాపు 50 మందితో అందరూ కలిసి అర్ధరాత్రి సుమారు11,గంటలు సమయంలో నిద్రిస్తున్న సమయంలో దళితుడు అయిన మునెప్ప ఇంటి మీద మూకుమ్మడిగా దాడిచేసి ఆడవారు, బాలింతలు అనే కనికరం లేకుండా విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ విషయంగా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని బాధితుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చిత్తూరు జిల్లా పరిపాలన అధికారి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడి బంధువు కోరుతున్నారు.

# ఆవోపా ఆధ్వర్యంలో రెండవ చలివేంద్రము



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్4,నంది పత్రిక ఆళ్లగడ్డ టౌన్ పాత బస్టాండు హనీఫ్రని మెడికల్ షాపు ప్రాంగణము నందు శనివారం ఆవోపా ఆధ్వర్యంలో రెండవ వాటర్ కూలర్ (చలివేంద్రం) ప్రారంభించారు. ఈ కూలర్ ను దివంగత గాదంశెట్టి నారాయణ సతీమణి జయమ్మ జ్ఞాపకార్థము ఆమె కుమారుడు రామయ్య, కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆవోపా సభ్యులు గాదంశెట్టి గణేష్ ముఖ్య అతిథిగా హాజరయి చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సెక్రటరీ గోవిందరాజులు, చీఫ్ ఎడిటర్ రాంప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

# రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు

**బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-27 కార్యక్రమం విజయవంతం**

**బడ్జెట్‌పై ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యం**

**టెక్నాలజీతో బడ్జెట్ ప్రక్రియ సరళీకరణ**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కృషి**

**ఆదాయ వనరుల పెంపుపై ప్రభుత్వ దృష్టి**

**జిల్లాల స్థాయికి బడ్జెట్ సంస్కరణలు**

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 04(నంది పత్రిక):–** రాయలసీమ జిల్లాల్లో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం సుమారు రు. 40 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్లు, ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన బడ్జెట్ అవుట్‌రీచ్ 202627 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని, దానికి సుమారు రు.40 వేల కోట్లను ఖర్చు చేయనున్నామని తెలిపారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం "బడ్జెట్ అవుట్‌రీచ్ 202627" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బడ్జెట్ రూపకల్పన అనేది అన్ని శాఖల సమన్వయంతో జరిగే ప్రక్రియ అని పేర్కొంటూ, ప్రతిపాదనల దశలోనే స్పష్టమైన ప్రణాళికలను సమర్పించడం అత్యంత ముఖ్యమని సూచించారు. గతంలో బడ్జెట్ ప్రక్రియ క్లిష్టంగా ఉండేదని, ప్రస్తుతం సాంకేతికత సహాయంతో సరళీకరణ జరిగి, తక్కువ సమయంలోనే వివరాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. "బడ్జెట్ ఇన్ బ్రీఫ్", "గైడ్ టు బడ్జెట్" వంటి పుస్తకాల ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక సవాళ్లు ఎదురైనా, ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వనరుల పెంపు ద్వారా పరిస్థితి మెరుగుపడుతోందన్నారు. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్ వంటి శాఖల ద్వారా ఆదాయం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సేవారంగ అభివృద్ధి, ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మల్టిప్లయర్ ఎఫెక్ట్ సృష్టించి రాష్ట్ర ఆర్థిక వృద్ధిని 11% నుంచి 15% వరకు పెంచడం లక్ష్యమని వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా బడ్జెట్ సంస్కరణలు అమలు చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని అధికారులకు సూచించారు. బడ్జెట్‌లో పారదర్శకత పెంపు ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరును సమీక్షించే స్థాయి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం – ఖర్చుల్లో అధిక భాగం జీతభత్యాలకే** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని... రాష్ట్ర రాబడిలో దాదాపు 99 శాతం వరకు జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చవుతున్న పరిస్థితి నెలకొందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి నెల వరకు ఈ వ్యయం సుమారు 88 శాతంగా ఉండగా, మార్చి నెల లెక్కలు కలిపితే అది 99 శాతానికి చేరినట్లు తెలిపారు. గతంలో 2019–20 మరియు 2020–21 ఆర్థిక సంవత్సరాల్లో ఈ వ్యయం వరుసగా 100 శాతం, 110 శాతానికి పెరిగినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు 21 శాతంగా ఉన్న హెచ్‌ఆర్ ఖర్చులు ఇప్పుడు భారీగా పెరిగిపోవడం ఆర్థిక వ్యవస్థపై భారంగా మారిందన్నారు. జీతాలు, పెన్షన్లతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు నిధులు కేటాయించాల్సిన పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందన్నారు. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్ర పరిస్థితి మరింత దిగువన ఉండగా, పొరుగు తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యయం కేవలం 47 శాతంగా ఉందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో భాగంగా గత మార్చి 31న రూ.6,000 కోట్లు, ఈ ఏడాది మార్చిలో రూ.7,000 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**పెన్షన్లకు తొలి ప్రాధాన్యం – జీతాల కంటే ముందుగా చెల్లింపు యోచన** ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లకు మొదటి స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇకపై ముందుగా పెన్షన్లు చెల్లించి, ఆ తర్వాతే జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు.

**మున్సిపాలిటీల్లో సంస్కరణలు – నిర్ణయాల్లో వేగం**మున్సిపల్ పాలనలో కీలక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ నిధుల విడుదల ఆర్థిక శాఖ ద్వారా జరిగేదని, దీనివల్ల ఆలస్యం చోటుచేసుకునేదని తెలిపారు. ప్రస్తుతం ఆ బాధ్యతలను నేరుగా మున్సిపల్ శాఖకు అప్పగించి, కమిషనర్లు మరియు చైర్మన్లకు పూర్తి అధికారాలు కల్పించినట్లు వెల్లడించారు. ఈ సంస్కరణను గత ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**డీఎంఎఫ్ నిధుల వినియోగం – జిల్లాలకు స్వయం నిర్ణయాధికారం** జిల్లా కలెక్టర్ల వద్ద ఉండే డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధులు గత ఐదేళ్లలో పూర్తిగా వినియోగించబడటంతో ప్రస్తుతం బ్యాలెన్స్ సున్నాగా మారినట్లు తెలిపారు. ఇకపై ఈ నిధులను జిల్లాల్లోనే ఉంచి, కలెక్టర్లకు గ్రీన్ ఛానల్ ద్వారా స్వతంత్రంగా వినియోగించే అధికారం ఇవ్వాలని నిర్ణయించారు.

**కేంద్ర పథకాల వినియోగంలో రాష్ట్ర కృషి** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 93 పథకాలలో రాష్ట్రం చురుకుగా భాగస్వామ్యం అవుతూ, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 14 పథకాలను అమలు చేస్తోంది. గతంలో నిలిచిపోయిన సుమారు 85 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, వాటి కోసం రూ.18,000 కోట్లను వినియోగించినట్లు తెలిపారు. కేంద్ర నిధులను సమర్థవంతంగా పొందేందుకు అన్ని శాఖలతో సమన్వయం కొనసాగుతోందని పేర్కొన్నారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి – భారీ ప్రణాళికలు**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు నీటిపారుదల రంగానికి అధిక నిధులు కేటాయించగా, సుమారు 10,000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.3,000 కోట్లను కేటాయించారు. పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (ప్రా) మోడల్ ద్వారా సేవలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**బడ్జెట్ వివరాలు – ఆదాయం, వ్యయం సమతుల్యం కష్టసాధ్యం** రాష్ట్ర ఆదాయం సుమారు రూ.2,34,000 కోట్లు కాగా, అప్పులతో కలిపి మొత్తం బడ్జెట్ రూ.3,32,000 కోట్లుగా ఉంది. రోజువారీ ఖర్చులకు సంబంధించిన రెవెన్యూ వ్యయం సుమారు రూ.2,56,000 కోట్లు కాగా, దీర్ఘకాల ప్రయోజనాల కోసం క్యాపిటల్ వ్యయం పెంపుపై దృష్టి సారించారు. ఈ ఏడాది రూ.50,000 కోట్ల మూలధన వ్యయం చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

**పాత బకాయిల క్లియరెన్స్ – కీలక చర్యలు** గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న రూ.24,819 కోట్ల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసినట్లు వెల్లడించారు. అదనంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కనీసం రూ.2,000 కోట్ల మేర కొత్త వనరులు సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలు – భారీ కేటాయింపులు** రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. 'ఎన్టీఆర్ భరోసా'కు రూ.33,000 కోట్లు, 'దీపం' పథకానికి రూ.2,000 కోట్లు, 'తల్లికి వందనం'కు సుమారు రూ.10,000 కోట్లు, 'అన్నదాత సుఖీభవ'కు రూ.6,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**పాలనా సంస్కరణలు పారదర్శకతకు ప్రాధాన్యం** నిధుల కేటాయింపులో ఆలస్యాన్ని తగ్గించేందుకు ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలకు నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయడంతో కలెక్టర్లకు స్పష్టత పెరుగుతుందని అన్నారు. పారదర్శకతను పెంచుతూ బలమైన వ్యవస్థలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ని పదవి నుండి వెంటనే తొలగించాలి.

**డాక్టర్ సుదీర్ దార.**

**వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్.**



**నందికొట్కూరు ఏప్రిల్ 4 ( నంది పత్రిక)** తిరుమల శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే విధంగా, అశ్లీల అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుని వెంటనే పదవి నుంచి తొలగించాలని వైఎస్ఆర్సిపి నియోజవర్గం ఇంచార్జ్ డాక్టర్ సుధీర్ దార ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయం నందు తిరుమల పవిత్రతకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సుధీర్ దార వైసిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సుధీర్ దార మాట్లాడుతూ శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన అత్యున్నత బాధ్యతలు ఉండి, అశ్రుల కార్యక్రమాలకు పాల్పడం అత్యంత సిగ్గుచేటని, టిటిడి ప్రతిష్టకు బి.ఆర్ నాయుడు వ్యవహార శైలి మాయని మచ్చని విమర్శించారు. టిడిపి చైర్మన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పర్వత యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివ రామకృష్ణారెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు జబ్బర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, బద్దుల శ్రీకాంత్, వైసీపీ నియోజవర్గ ఎస్సి సేల్ అధ్యక్షులు మార్కెట్ రాజు, యువత నాయకులు లడ్డు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టేకురుపేట పంచాయతీ అభివృద్ధిలో దూసుకెళ్లింది సర్పంచ్ రమణారెడ్డి నాయకత్వానికి ప్రశంసలు








**పోరుమామిళ్ల ఏప్రిల్ 4 (నంది పత్రిక):**వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయతీఢ గత ఐదేళ్లలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిన గ్రామంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి పదవి విరమణ సందర్భంగా గ్రామంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. 2021 నుంచి 2026 వరకు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన రమణారెడ్డి నాయకత్వంలో టేకురుపేటలో అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి.

**ప్రభుత్వ సేవలకు మౌలిక వసతులు**సచివాలయం, రైతు భరోసా కేంద్రానికి స్థలం కేటాయించడం, నీటి వసతులు కల్పించడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారు.

**విద్యా రంగం అభివృద్ధి** విద్యారంగంలో జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు కాంపౌండ్ నిర్మాణం, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు.

**ఆరోగ్య సేవలు** ఆరోగ్యరంగంలో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి, కాంపౌండ్, మీటింగ్ హాల్, నీటి సదుపాయాలు కల్పించారు.

**ఆర్థిక అభివృద్ధి** గ్రామ ఆర్థికాభివృద్ధికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి స్థానిక వ్యాపారులకు అవకాశాలు కల్పించారు.

**శుద్ధి నీటి సదుపాయాలు** హరిజనవాడలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, టేకురుపేట, టేకూరు, బాలిరెడ్డి పల్లె, సూసిదిపల్లెలకు శుద్ధి నీటి సదుపాయాలు అందించారు. రోడ్ల అభివృద్ధి

రోడ్ల అభివృద్ధిలో భాగంగా సుమారు కోటి రూపాయలతో రెండు కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించారు.

**స్మశానాల అభివృద్ధి** స్మశానాలకు వెళ్లే మార్గాలను సౌకర్యవంతంగా చేసి, కర్మకాండల కోసం ప్రత్యేక గదులు నిర్మించారు.

**సాంస్కృతిక చిహ్నాలు, సామాజిక వేదికలు** గ్రామ సాంస్కృతిక అభివృద్ధికి టేకురుపేట సెంటర్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు, నాలుగు రచ్చబండలు నిర్మించారు.

**జగనన్న కాలనీ అభివృద్ధి** జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాల కేటాయింపు, నీటి సదుపాయాలు కల్పించి మౌలిక వసతులను బలోపేతం చేశారు.మొత్తంగా టేకురుపేట, టేకూరు, బాలిరెడ్డి పల్లె, సూసిదిపల్లెలలో కలిపి సుమారు మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం విశేషం.పదవి విరమణ సందర్భంగా సర్పంచ్ రమణారెడ్డిని వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది సన్మానించారు. ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేసి ఆదర్శ సర్పంచ్‌గా నిలిచారని ప్రశంసించారు. ఇతర నాయకులు, గ్రామ ప్రజలు కూడా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, వైస్ సర్పంచ్ బాలిరెడ్డి, ముత్యాల చినరాయుడు, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి తిరుమల పవిత్రతను కాపాడండి





**పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేసిన టి టి డి చైర్మన్ ను తొలగించేలా టిడిపి నాయకులకు బుద్దినివ్వండి**

**ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు**

**బనగానపల్లె ఏప్రిల్ 4(నందిపత్రిక)** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిని తన రాసలీల కార్యక్రమాలతో అపవిత్రం చేసిన టి టి డి చైర్మన్ బి ఆర్ నాయుడు ను పదవి నుండి తొలగించేల ఆ పార్టీ నాయకులకు పెద్దలకు బుద్దినివ్వాలని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం తమ పార్టీ నాయకులు అనుచరులతో స్థానిక ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,అవుకు పట్టణం మాజీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్ర రెడ్డి, బనగానపల్లె మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి, అబ్దుల్ ఖైర్,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,అబ్దుల్ ఫైజ్,అంబటి రవికుమార్ రెడ్డి,కునుకుంట్ల రామన్న, వాయునంద గౌడ్,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,గౌండా నాగరాజు,కుమ్మరి సురేష్,హుస్సేనాపురం గడ్డం అమీర్ భాష,తమ్మడపల్లె సుబ్బారెడ్డి,మధు, ఖానిక్,పోలూరు కృష్ణ, వెంకటసుబ్బయ్య,యాగంటి పల్లె శంకర్ రెడ్డి, నొస్సం సాంబశివ రెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు వైసీపీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయన గృహం నుండి వైసీపీ జెండాలు పట్టుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువుల దేవదేవుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలి రాసలీలలు,అనైతిక కార్యక్రమాలకు పాల్పడిన బి.ఆర్.నాయుడు చైర్మన్ గా వెంటనే దిగిపోవాలి.అలాంటి వ్యక్తి మీద ఎలాంటి చర్యలు చంద్రబాబు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతింటున్న కూడా కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు తిరుమల పవిత్రతను కాపాడి బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని అన్నారు. వైసీపీ మండల కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం శివాలయం కు చెందిన భూముల్లో అక్రమ మైనింగ్ కు టీడీపీ నాయకులు పాల్పడుతున్నారని దీని పై దేవాదాయ శాఖ ,మైనింగ్ శాఖ చోద్యం చూస్తున్నాయని అక్రమాలతో టీడీపీ నాయకులు కోట్లాది రూపాయలు జేబుల్లో నింపుకొంటున్నారని అన్నారు



# రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శక సేవలు అందిస్తాం

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4నంది పత్రిక** రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం వీరవాసరం మండలం తోలేరు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంతమంది రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి, వారి భూముల వివరాలు, కౌలు సాగు పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. రైతులు అందించిన వివరాలను పట్టాదారు పాస్ పుస్తకాల్లో నమోదైన సమాచారంతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం, ఐదుగురు రైతులకు స్వయంగా పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూములపై పూర్తి హక్కులు పొందేందుకు జాయింట్ ఖాతాల్లో ఉన్న భూములను విడదీసుకోవాలని రైతులకు సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి పారదర్శకంగా సేవలు అందిస్తారని తెలిపారు. రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీఅనంతరం తోలేరు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు.రాబోయే రబీ సీజన్ నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోనె సంచులు, తేమ కొలిచే యంత్రాలు, తూకం పరికరాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. రైతులు గోనె సంచులను అవసరానికి అనుగుణంగా మాత్రమే తీసుకోవాలని, ప్రతి సంచిని పరిశీలించాలని సూచించారు. ధాన్యం రవాణా ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో సమస్యలు ఉంటే మధ్యవర్తులు లేదా మిల్లర్లను సంప్రదించకుండా నేరుగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు కె.ఏ.ఎస్.ఎస్. శ్రీనివాస్, తహసీల్దార్ రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బస్సీబాబు, వీఆర్వోలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రాజధానిపై జగన్ విధ్వంసం

# అమరావతిపై చంద్రబాబు విజయం

- అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి రాష్ట్ర అభివృద్ధి
- జగన్ విధ్వంసానికి చెక్‌డ అమరావతి జయభేరి
- పార్లమెంట్‌లో 50కి పైగా పార్టీల మద్దతుడ వైసీపీ వాకౌట్ షాక్
- అభివృద్ధి చేసిన చంద్రబాబుడ అడ్డుకున్న జగన్
- మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు
- విశ్వసనీయతపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు
- జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి/మంగళగిరి,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4:నంది పత్రిక** రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యత అని, గత వారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం,తలాక్ సి ఎ ఎ , వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివృద్ధినే దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. అమరావతిని నమ్మి 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కావడంతో ప్రభుత్వ ఖజానా నుంచి రూపాయి ఖర్చు అవసరం లేదన్నారు. 20142019 మధ్య టీడీపీ హయాంలో 54 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామని, కానీ 2019లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి అభివృద్ధిని పాతరేసారని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే జగన్ చేసిన విధ్వంసాన్ని సరిచేసే పనులు ప్రారంభించి అమరావతి అభివృద్ధి, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్ నిర్మాణం, కొత్త పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్‌ను 18 నెలల్లో పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తామని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను 13 వేల కోట్లతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామని చెప్పారు. రాయలసీమలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని అబద్ధాలు చెప్పిన వైసీపీని తప్పుబట్టి, 18 నెలల్లోనే సీమలో 2,200 కోట్లతో పనులు చేపట్టి కుప్పం వరకు నీరు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.



## పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కారం నిర్లక్ష్యం వద్దు.

### జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4 నంది పత్రిక** గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గత నవంబర్ 1 నుండి మార్చి 31 వరకు పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కార ప్రగతిని శాఖల వారీగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నవంబరు ఒకటి నుండి మార్చి 31 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి స్వీకరించిన పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులకు సంబంధించి 13,738 ఫిర్యాదులకు గాను 13,006 ఫిర్యాదులు పరిష్కరించగా వాటిలో సమగ్రంగా పరిష్కరించని 732 ఫిర్యాదులను ఫ్రీ ఆడిట్ టీం ద్వారా గుర్తించడం జరిగిందని అన్నారు. వాటిని ఇంకా బెటర్ గా పరిష్కరించే దిశగా సంబంధిత జిల్లా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రతిరోజు ఒక గంట పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి కేటాయించాలని అన్నారు. తద్వారా నిర్దేశిత గడువులో ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించవచ్చునని తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని వారు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో అధికారులు కూడా అదే స్థాయిలో శ్రద్ధతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పిజిఆర్ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదులు పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవాలని లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామ వార్డు అధికారి వై దోసిరెడ్డి, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం రామనాథరెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి జి గీతా బాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6 నుండి "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" 100 రోజుల కార్యక్రమం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4నంది పత్రిక** రాష్ట్రవ్యాప్తంగా "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ఏప్రిల్ 6, 2026 నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాలో సోమవారం ఘనంగా ప్రారంభించనున్నారు. నీటి వనరుల సంరక్షణ, సమర్థవంతమైన వినియోగం,, సాగు నీటి నిర్వహణలో రైతుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. సాగు నీటి సంఘాల పాత్రను బలోపేతం చేయడం, నీటి వినియోగంపై అవగాహన పెంచడం, సమగ్ర నీటి నిర్వహణను సాధించడం కోసం ప్రభుత్వం ఈ 100 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ముందస్తు చర్యల్లో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ 5, 2026న మధ్యాహ్నం 2.30 నుండి 3.00 గంటల మధ్య టెలికాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో నీటిపారుదల, ఉద్యానవన, పురపాలక, అటవీ శాఖల అధికారులు, అలాగే నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, భాగస్వాములు అందరూ ఈ టెలికాన్ఫరెన్స్‌లో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమంపై పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి వినియోగదారుల సంఘాలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, వాటిని కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, కార్యక్రమం అమలులో భాగంగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, రైతులకు శిక్షణ ఇవ్వడం, నీటి వినియోగంపై పర్యవేక్షణను బలోపేతం చేయడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సాగు నీటి పంపిణీలో పారదర్శకత, సమానత్వం తీసుకురావడం, నీటి వృథాను తగ్గించడం, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అప్సడా రిజిస్ట్రేషన్లను నూరు శాతం త్వరితగతిన పూర్తి చేయాలి



- అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు
- మడ అడవుల ప్రాంతాల్లో చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదు
- పీ.జి.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం
- బలహీన వర్గాల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి
- గ్రామపంచాయతీల వారీగా లక్ష్యాలకు అనుగుణంగా పని దినాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 4,నంది పత్రిక** జిల్లాలో అప్సడా రిజిస్ట్రేషన్లను నూరు శాతం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనిలో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ పీ.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో శనివారం మత్స్య, డ్వామా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మండలాల వారీగా అప్సడా రిజిస్ట్రేషన్ల ప్రగతిని సమీక్షిస్తూ భీమవరం, కాళ్ళ, మొగల్తూరు, నరసాపురం, ఆకువీడు మండలాల్లో ప్రగతి తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వీఏఎస్‌లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు 76,540 ఎకరాల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్లు పూర్తి కాగా, మిగిలిన 29,018 రిజిస్ట్రేషన్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. సాకులు చెప్పే అధికారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. మడ అడవులు ఉన్న దర్భరేవు, బియ్యపు తిప్ప, వేములదీవి ప్రాంతాల్లో ఆక్వా చెరువుల తవ్వకాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని ఆదేశించారు. ఆక్వా సాగులో నిషేధిత మందుల వినియోగం నివారించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. జూన్ నుండి యుఎస్ఎఫ్డిఏ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. నరసాపురం, మొగల్తూరు ప్రాంతాల మత్స్యకారులకు అందజేసిన 100 పడవలను వారు స్వయంగా వినియోగిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించాలని, ఇతరులకు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు వసతి గృహాలను ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, త్రాగునీటి వసతిని పరిశీలించాలని సూచించారు. బలహీన వర్గాల గృహ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల వారీగా లక్ష్యాలకు అనుగుణంగా పని దినాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నచో సీనియర్ మేట్స్‌ను గౌరవ వేతనంపై నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డి. శ్రీనివాస్, జిల్లా స్వర్ణ గ్రామ/వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డీపీఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఎంపీడీవోలు, ఎఫ్‌డీఓలు, ఎఫ్ఏఎస్‌లు, డ్వామా అధికారులు పాల్గొన్నారు..




## గిర్ని తండా అంగన్వాడి సెంటర్లో ఘనంగా విద్యార్థి పుట్టినరోజు వేడుక.



**కేసముద్రం, ఏప్రిల్ 04(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గిర్ని తండా అంగన్వాడి కేంద్రంలో గుగులోతు వెంకటేష్ అనూష దంపతుల కూతురు మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు ఎస్ రమాదేవి, కవిత ఆధ్వర్యంలో 15 వార్డు కౌన్సిలర్ విజయ బద్రు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అన్నప్రసాదాలు, పుట్టినరోజు వేడుకలు, అక్షరాభ్యాసాలు, ప్రభుత్వం చేయించడం పేదలకు ఒక వరం లాంటిదన్నారు. ప్రతి ఒక్కరూ ముందుగా తమ పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని, అంగన్వాడీ కేంద్రంలో అందజేసే విలువైన పోషక ఆహారాలు పిల్లలకు రక్తహీనత లేకుండా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం జనార్ధన్, సంతోష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వా లక్ష్యం:రవీంద్రారెడ్డి



**కాశినయన, ఏప్రిల్ 4 (నంది పత్రిక):**కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో శనివారం పట్టా దార్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పాల్గొని రెవెన్యూ అధికారులతో కలిసి 99 మంది లబ్ధిదారులకు రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాసుపుస్తకాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించి ప్రస్తుతం అధికారిక రాజముద్ర కలిగిన పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, లక్కిరెడ్డి రామ లక్ష్మమ్మ,అల్ల ప్రకాష్,పిరావాలి, వెంకటరామిరెడ్డి, జయమ్మ, పెద్ద కొండారెడ్డి, పోలిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**విద్యాసంస్థలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.**
**గంజాయి సాగు చేస్తే రైతు పథకాలు రద్దు.**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి.**
**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 04(నంది పత్రిక):** మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించి, మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్‌లు, హ్యాండ్ బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సందర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహశీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలన్నారు. బార్ షాపుల నిర్వహాకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టి బీసీ, మైనార్టీ, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో ప్రత్యేక నిఘా పెట్టి అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, జిల్లాలోని రైతులు రహస్యంగా ఏమైనా గంజాయిని సాగు చేస్తే వారికి లభించే రైతు భరోసా, రైతుబంధు, రైతు భీమా తదితర పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు.

మాదక ద్రవ్యాల నిరోధక విభాగం జిల్లాలో పూర్తిస్థాయిలో పనిచేయాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన సేకరణ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో ఉన్న మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మహబూబాబాద్, తొర్రూరు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఎస్పీ తిరుపతిరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, డ్రగ్ ఇన్స్ పెక్టర్ ఉమారాణి, వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి.





**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 04(నంది పత్రిక):** జిల్లాలోని మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణం ఇల్లందు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ, సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తూ వచ్చిన మొక్కజొన్నలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, మద్దతు ధర రూ.2400 చెల్లించాలని, రైతుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి ఈ నామ్ విధానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. పెసర్లు, మినుములు, వేరుశనగ, తదితర పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని, ఈ పంటల ద్వారా ప్రస్తుతం మార్కెట్లో అధిక ధరలు పలుకడంతో రైతులు లాభాలలో ఉంటారని అన్నారు. అందుకు సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్లో అంతర్గత సౌకర్యాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు.

కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారిణి సరిత, ఏడిఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# నందిగామలో 72 మందికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**55.06 లక్షల ఆర్థిక సహాయం పేదలకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ బ్యూరో చీఫ్ ఏప్రిల్ 4:నంది పత్రిక** నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో 72 మంది లబ్ధిదారులకు రూ.55,06,817 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను కూటమి నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన పేద, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వైద్య చికిత్స కోసం బాధపడుతున్న లబ్ధిదారులు తమను సంప్రదించగా, సిఫారసు లేఖలతో సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయించి ఈ ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, "జనహితమే మనహితం" అనే ధ్యేయంతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, వివిధ హోదాల డైరెక్టర్లు, కూటమి నేతలు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డలో రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 4,నంది పత్రిక** ప్రతి సంవత్సరం ఈస్టర్ పండగ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని క్రైస్తవ సమాజం రన్ ఫర్ జీసస్ బారి ర్యాలీ నిర్వహించారు. సిఎస్ఐ టౌన్ చర్చి నుండి పట్టణ పుర విధులలో దేవుని పాటలతో క్రీస్తు స్మరణ చేసుకుంటూ రన్ ఫర్ జీసస్ యాత్ర సాగింది. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ యేసుక్రీస్తు సిలువలో మన పాపములకై మరణించి తిరిగి పునరుద్ధానుడైన రోజును ఈస్టర్ గా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. యేసుక్రీస్తు సజీవుడైన సువార్తను, క్రైస్తవుల ఐక్యతను సూచించడమే రన్ ఫర్ జీసస్ ముఖ్య ఉద్దేశనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణంలోని పలు చర్చిల పాస్టర్లు, సంఘాల సభ్యులు, కల్వరి యూత్ సభ్యులు జి జే లింకన్, బి చార్లెస్, వై ఎస్ ఇమ్మానియేల్, వై రాజేష్, వై అనిల్, భారత్ కుమార్, డా. రాజ్ కుమార్, చిన్నరాజు, అశోక్, కిరణ్, పలు చర్చిల క్రైస్తవ సమాజం తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని 15 సూత్రాల పథకం కమిటీలో సభ్యునిగా ఉస్మాన్ భాష

**- అభినందించిన మంత్రి ఫరూక్**
**- అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేసిన మంంత్రి ఫరూక్**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 4 ( నంది పత్రిక )** ప్రధాని 15 సూత్రాల పథకం అమలు కమిటీలో సభ్యునిగా నంద్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఉస్మాన్ భాష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉస్మాన్ బాషాకు అపాయింట్మెంట్ కాపీని అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సయ్యద్ సబిహా పర్వీన్, మరో కమిటీ సభ్యుడు దేవిపాల్ దివాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి 15 సూత్రాల పథకాన్ని ఈ కమిటీ పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సయ్యద్ సబిహా పర్వీన్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్ న్యూ ఫిఫ్టీన్ పాయింట్ ప్రోగ్రాం కమిటీని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, నంద్యాల ఎంపీ, ఎమ్మెల్యేలు తదితర జిల్లా అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు.

# ఘనంగా "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం

## కలసపాడులో క్రీస్తు సందేశాన్ని పంచి ఐక్యత వ్యక్తం




**కలసపాడు ఏప్రిల్ 4 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా, మండల కేంద్రమైన కలసపాడులో ఘనంగా "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం నిర్వహించబడింది. సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజీ, పరిశుద్ధ పేతురు-పరిశుద్ధ పౌలు సిఎస్ఐ పట్టణ దేవాలయ డీనరి చైర్మన్ బండి శామ్యూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రారంభంలో స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద ప్రార్థనలతో కార్యక్రమానికి వైభవంగా ప్రారంభం మాదిరి ఇచ్చి, అనంతరం పాటలతో, శాంతియుత ర్యాలీగా పురవీధుల ద్వారా చర్చి దగ్గరికి చేరారు.క్రీస్తు మరణం జయించి తిరిగి లేచినాడు అనే ఉద్దేశంతో, పాల్గొన్న సంఘ గురువులు, కమిటీ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు, యూత్ మరియు చిన్నపిల్లలు "పరిగెత్తు, పరిగెత్తు, యేసు కొరకు పరిగెత్తు" అని నినాదిస్తూ సందేశాన్ని విస్తరించారు. ఈ కార్యక్రమం ద్వారా క్రైస్తవులు ముందస్తుగా ఈస్టర్ పండుగ శు భాకాంక్షలు ఒకరికి ఒకరు తెలియజేసి, సంఘ ఐక్యతను బలోపేతం చేశారు. ఈ ఘన కార్యక్రమంలో ప్రెస్బిటర్ రెవరెండ్ సింగమాల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్, కమిటీ సభ్యులు కిషోర్, సైమన్, రత్నరాజు, కమలాకర్, ప్రసన్న, రాహుల్, మేరీ ప్రసన్న, కీర్తి కావేరి, మేరమ్మ, వసంత కుమారీ, స్వామిపాదం, డేవిడ్ దయామూర్తి, సాల్మన్, వరదరాజు, జాకబ్, రవి క్రీస్తుదారి, సంగీతరావు, కారు ప్రవీణ్, శ్రీనివాస్ పాల్, సునీల్, ప్రభుకుమార్, అరుణ్ ప్రకాశ్, వినీల్, విజయ జ్యోతి, నిర్మల దయానిధి, గీతారూత్, స్వరూప, సలోమి, జెసింత, నాగరాణి, రత్న సుభాషిణి, సునీత, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.



# సెల్ ఫోన్ దొంగల ముఠా ను పట్టుకున్న పోలీసులు

**రూ.6.5 లక్షల విలువైన 30 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**బనగానపల్లె, ఏప్రిల్ 4 నందిపత్రిక** సెల్ ఫోన్ దొంగిలించడమే వృత్తిగా ఎంచుకొని సెల్ దొంగతనాలు చేస్తున్న నలుగురు సభ్యులున్న ముఠా ను బనగానపల్లె పోలీసులు చాక చక్యంగా పట్టుకొని అరెస్టు చేసి వారినుండి 30 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.బనగానపల్లె పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టరు ప్రవీణ్ కుమార్ శనివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు బనగానపల్లె నుంచి డోన్ వైపు జలదుర్గం మార్గంలో వెళ్తున్నారని సమాచారం అందింది. సమాచారం తెరిచిన వెంటనే ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన పోలీసు సిబ్బందితో కలిసి యాగంటిపల్లె రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు.శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో అతివేగంగా వస్తున్న మారుతి సుజుకి ఎక్స్‌ఎల్6 వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించారు. అయితే వాహనం వెనక్కి తిప్పి తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో, పోలీసులు వెంబడించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. వారిలో రమేష్, లక్ష్మయ్య, నిఖిల్ మేజర్లు కాగా, చరణ్ (17) అనే మైనర్ కూడా ఉన్నాడు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద నుండి దొంగిలించిన 30 సెల్‌ఫోన్లు, సారాయి ఉండగ వాటిని వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన సెల్‌ఫోన్ల విలువ సుమారు రూ.6.5 లక్షలకుపైగా ఉంటుందని సీఐ తెలిపారు. పోలీసుల విచారణలో, ఈ నలుగురిని హైదరాబాద్‌కు చెందిన యశ్వంత్ అలియాస్ గుండి యేసు అనే వ్యక్తి నియమించి, వారికి వాహనం ఇచ్చి నెలకు రూ.20,000 నుండి రూ.25,000 వరకు జీతం ఇస్తూ మొబైల్ దొంగతనాలు చేయిస్తున్నట్లు వెల్లడైంది. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దొంగతనాలు చేయాలని సూచించినట్లు తెలిసింది.ఈ గ్యాంగ్ గత నెల 22న హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో మొబైల్ దొంగతనాలకు పాల్పడింది. మార్చి 31న బనగానపల్లెలో రెండు సెల్‌ఫోన్లు దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. తిరుగు ప్రయాణంలో మళ్లీ బనగానపల్లె మీదుగా వెళ్తుండగా పోలీసులు వీరిని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వాహనాన్ని కూడా సీజ్ చేశారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన మరియు పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.



నంది పత్రిక

ఆదివారం 05 - 04 -2026

# ఉత్కంఠ భరితముగా బండలాగుడు పోటీలు





### రాష్ట్రస్థాయి పెద్ద బండ లాగు వృషభముల పోటీలను ప్రారంభించిన... మాండ్ర, గిత్త. శ్రీ శ్రీ రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాండ్ర.

**జూపాడుబంగ్లా :ఏప్రిల్: 4 : (నంది పత్రిక)** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరతముగా శనివారంతో మూడవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని శ్రీ రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పెద్ద బండలాగు వృషబాల పోటీలను మండ్రా శివానందరెడ్డి ,గిత్త జయసూర్య లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి కి ఆలయ మర్యాదలతో దుశ్యాలువతో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల బండలాగుడు పోటీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్లు అని ఇప్పుడు ఎడ్ల పెంపకము తగ్గిపోతున్న రోజుల్లో మరలా వాటిని గుర్తు చేసేల చూడడానికి చాలా ఆనందంగా ఉందని అన్నారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మందటి నారాయణరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి,జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, నందికొట్కూర్ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్,నంద్యాల టిడిపి సహాయ కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న,జమీల్, కొక్కెరంచ నారపరెడ్డి,తర్తూరు రమణారెడ్డి,రామ్మోహన్ రెడ్డి, తరిగోపుల గిరీశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, మందడి దొరబాబు రెడ్డి, సుధాకర్ తో పాటు నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రహ్మణ్యం, జూపాడు బంగ్లా ఎస్సై కే. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




## పదవికాలం ముగించిన పంచాయితీ సర్పంచ్ ల సంబరాలు



**బనగానపల్లె ఏప్రిల్ 4నందిపత్రిక** బనగానపల్లె పట్టణ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గా ఐదు సంవత్సరాలు పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా శనివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు సర్పంచ్, వార్డు సభ్యులు అబ్దుల్ ఫైజ్ ,కుమ్మరి సురేష్,గౌండా నాగరాజు, రామసుబ్బారెడ్డి, దస్తగిరి, రహిమాన్, ప్రసాద్ వార్డు మెంబర్లు సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిచే కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం లో,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి సూర కిషోర్ కుమార్,గులాంనబీ పేట రఘునాథ రెడ్డి,మెకానిక్ అబెద్, కార్పెంటర్ ఖాదర్ బాషా,చాంద్ బాషా,శశి,సుబ్బరాయుడు,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ నాయుడును తొలగించి తిరుమల పవిత్రతను కాపాడండి

### మాజీ ఎమ్మెల్యే బ్రిజేంద్రా రెడ్డి



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్4,నంది పత్రిక** బీఆర్ నాయుడును చైర్మన్ పదవి నుండి తక్షణమే తొలగించి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి డిమాండ్ చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆళ్లగడ్డ పట్టణం గాయత్రి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని పూజలు చేసి, టెంకాయలు కొట్టి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రానికి చైర్మన్ గా ఉండి పరాయి మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించి తిరుమల దేవస్థానంను అపవిత్రం చేసిన బీఆర్ నాయుడుని తక్షణమే చైర్మన్ పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి ,రాజరెడ్డి, గురప్ప,కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన భూహక్కులు కల్పించడమే లక్ష్యం.. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య





### రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్నికల హామీ మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు

**జూపాడుబంగ్లా : ఏప్రిల్ :4 (నంది పత్రిక )** మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో "మీ భూమి - మీ హక్కు" ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను శనివారం రైతులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతులకు క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి...మీ హక్కు పేరట రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించాము అన్నారు. రైతే రాజు, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, బన్నూరు కట్ట పరమేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు గోరి సాహెబ్, ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, ఏపీవో రేష్మ, ఏపీఎం అంబమ్మ, వీఆర్వోలు బాలకృష్ణ, వీఆర్ఏలు,సచివాలయ సిబ్బంది, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధమైన భరోసా

### నంద్యాలలో దీపాలు వెలిగించి మంత్రి ఎన్ఎండి ఫరూక్ సంబరాలు



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 4 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ, రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శనివారం నంద్యాలలోని గాంధీ చౌక్ వద్ద గల తన నివాసంలో "జై అమరావతి" అంటూ మంత్రి ఫరూక్ దీపం వెలిగించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా ఖరారు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీతో పాటు, కేంద్రంలోని ఉభయ సభలలో పునర్విభజన చట్ట సవరణ చేయడం రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకమని ఆయన తెలిపారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో విశేష కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి , మరియు మంత్రి నారా లోకేష్ గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన అమరావతి అన్నదాతలకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల త్యాగం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అమరావతి ఇకపై కేవలం ఒక ప్రాంతం మాత్రమే కాదని, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రపంచం గర్వించదగ్గ నగరంగా రూపుదిద్దుకుంటుందని మంత్రి ఫరూక్ ధీమా వ్యక్తం చేశారు.

# బోర్డు ఏదైనా.. సమగ్ర మేధో వికాసం కావాలి

మన దేశంలో పాఠశాల విద్య గత దశాబ్ద కాలంగా అత్యంత వేగంగా మార్పులకు లోనవుతోంది. ఒకప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కువగా స్థానిక రాష్ట్ర బోర్డు పాఠశాలల్లో చదివించేవారు. కానీ నేడు జాతీయ, అంతర్జాతీయ బోర్డు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించేందుకే అధిక ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ), ఇండియన్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (ఐసీఎస్ఈ) వంటి జాతీయ బోర్డులతో పాటు, ఇంటర్నేషనల్ బ్యాకలారియేట్ (ఐబీ), కేంబ్రిడ్జ్ అసెస్మెంట్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ (సీఏఐఈ) వంటి అంతర్జాతీయ పాఠ్యప్రణాళికలు భారతీయ పాఠశాల విద్యా ముఖచిత్రాన్ని వేగంగా మారుస్తున్నాయి. గ్లోబల్ పోటీ, మారుతున్న ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యపై తల్లిదండ్రుల ఆకాంక్ష వంటివి ఈ పరిణామాలకు ప్రధాన ప్రేరణగా నిలుస్తున్నాయి. దేశంలోని పాఠశాల విద్యా వ్యవస్థను సమగ్రంగా పరిశీలిస్తే, ఇప్పటికీ సుమారు అరవై శాతానికి పైగా విద్యార్థులు రాష్ట్రాల విద్యా బోర్డుల పరిధిలోనే విద్యనభ్యసిస్తున్నారు. మాతృభాషలో బోధన, స్థానిక సంస్కృతికి ప్రాధాన్యం, తక్కువ ఖర్చుతో విద్య అందుబాటులో ఉండటం వీటి ప్రధాన బలాలు. అదే సమయంలో, జాతీయ స్థాయి పోటీని ఎదుర్కొనే క్రమంలో రాష్ట్ర బోర్డులు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ2020)కు అనుగుణంగా తమ పాఠ్య ప్రణాళికలను ఆధునీకీకరిస్తూ ముందడుగు వేస్తున్నాయి. సీబీఎస్ఈ బోర్డు దేశవ్యాప్తంగా దాదాపు 27వేలకు పైగా పాఠశాలలతో తన ప్రభావాన్ని కొనసాగిస్తోంది. జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ సిలబస్ బలమైన పునాదిగా మారుతోంది. విదేశాల్లో నివసించే భారతీయ విద్యార్థుల కోసం 'గ్లోబల్ కరిక్యులం'ను ప్రవేశపెట్టే దిశగా సీబీఎస్ఈ అడుగులు వేస్తోంది. నాణ్యతకు ప్రతీకగా నిలిచే మరో బోర్డు ఐసీఎస్ఈ. కేవలం మార్కుల కోసమే కాకుండా, సమగ్ర మేధో వికాసానికి ప్రాధాన్యం ఇస్తోంది.

అంతర్జాతీయ కరిక్యులం కలిగిన ఐబీ, కేంబ్రిడ్జ్ పాఠశాలల సంఖ్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద అంతర్జాతీయ పాఠశాలల కేంద్రంగా అవతరించింది. 2025 ప్రారంభం నాటికే దేశంలో వెయ్యికి పైగా అంతర్జాతీయ పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ విద్యార్థులకు పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా, పరిశోధన, తార్కిక ఆలోచన, సామాజిక అవగాహన... తదితర అంశాలపై విస్తృత శిక్షణ ఇస్తారు. ఈ విధానాలు విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయి. అలాగే సీబీఎస్ఈ + కేంబ్రిడ్జ్, సీబీఎస్ఈ + ఐబీ వంటి డ్యూయల్ అఫిలియేషన్ పాఠశాలల సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే అధిక ఫీజులు ఈ విద్యను కొన్ని ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితం చేస్తున్నాయన్న వాస్తవాన్ని విస్మరించలేం. అయినప్పటికీ, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ఇవి మెరుగైన పునాదిని వేస్తున్నాయి. భవిష్యత్ విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదన్నది స్పష్టమవుతోంది. 2025 నాటి విద్యా పోకడలను పరిశీలిస్తే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కోడింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డిజైన్ థింకింగ్ వంటి ఆధునిక అంశాలు ప్రాథమిక స్థాయి నుంచే పాఠ్యాంశాల్లో భాగమవుతున్నాయి. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల ఆధారంగా కాకుండా, వారి సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాల ఆధారంగా మదింపుచేసే 'హోలిస్టిక్ రిపోర్ట్ కార్డ్' విధానం విస్తరిస్తోంది. డిజిటల్ లెర్నింగ్ టూల్స్ వినియోగం తరగతి గదులను మరింత ఇంటరాక్టివ్‌గా, చైతన్యవంతంగా మారుస్తోంది. ఏ బోర్డు గొప్పది అన్న చర్చ కంటే, విద్యార్థి ఆసక్తులు, కుటుంబ ఆర్థిక స్థితి, కెరీర్ లక్ష్యాలకు ఏ విద్యా విధానం సరిపోతుందో నిర్ణయించుకోవడమే నేటి అవసరం. రాష్ట్ర బోర్డులు విద్యా వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తుంటే, జాతీయ, అంతర్జాతీయ బోర్డులు ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందిస్తున్నాయి. సిలబస్ ఏదైనా సరే, అది విద్యార్థిని స్వతంత్రంగా ఆలోచించేలా చేసి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దినప్పుడే ఆ విద్యకు సార్థకత లభిస్తుంది.

సాంకేతికత, నైపుణ్యాధారిత విద్య మేళవింపుతో సాగే ఈ ప్రయాణం మన భావి భారత పౌరులను ప్రపంచంతో పోటీ పడేలా సిద్ధం చేస్తోంది. విద్యా వ్యవస్థలో వస్తున్న ఈ సానుకూల మార్పులు దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తల్లిదండ్రులు కేవలం బ్రాండ్ నేమ్స్ వెనుక పడకుండా పాఠశాల నాణ్యత, ఉపాధ్యాయుల నైపుణ్యం, కుటుంబ ఆర్థిక స్థితిగతులతో పాటు తమ పిల్లల మానసిక వికాసానికి ఏది సరైనదో గుర్తించి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే మనం ప్రతిభావంతమైన తరాన్ని ప్రపంచానికి అందించగలం.

## ట్రంప్ తోనే మీకు ప్రమాదం... మిస్సింగ్ పైలట్ తల్లికి ఇరాన్ సందేశం

అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ జ్వాలలు ఇప్పట్లో చల్లారేట్టు లేవు. శుక్రవారం నాడు తమ దళాలు రెండు అమెరికన్ సైనిక విమానాలను కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించడంతో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ ఘటనలో ఒక పైలట్‌ను రక్షించగా, మరొకరు గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో, తన కొడుకు (పైలట్) ఆచూకీ తెలియడం లేదంటూ ఓ అమెరికన్ మహిళ సోషల్ మీడియాలో వ్యక్తం చేసిన ఆవేదనకు ఇరాన్ రాయబార కార్యాలయాలు ఊహించని రీతిలో సమాధానం ఇచ్చాయి."ఈ రాత్రి కూల్చివేయబడిన రెండు ఎఫ్-15 విమానాల పైలట్ల కోసం ప్రార్థించండి. నా కొడుకుల్లో ఒకడు ఫైటర్ పైలట్. అతని నుంచి లేదా అతని యూనిట్ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. నా గుండె ఆందోళనతో నిండిపోయింది," అంటూ ఆ తల్లి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ పోస్టుపై పాకిస్థాన్‌లోని ఇరాన్ ఎంబసీ తీవ్రంగా స్పందించింది. "మీ కొడుకులు డొనాల్డ్ ట్రంప్ వద్ద కంటే ఇరాన్ కస్టడీలో ఎక్కువ సురక్షితంగా ఉంటారని నమ్మండి. అతను అమెరికన్ రెస్క్యూ టీముల చేతిలో పడకుండా, ఇరాన్ చేత బంధించబడి ఉండాలని ప్రార్థించండి. ముస్లింలుగా, నాగరిక ఇరానియన్లుగా బందీలను గౌరవంగా ఎలా చూసుకోవాలో మాకు తెలుసు," అని పేర్కొంది. ఇదే తరహాలో దక్షిణాఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ కూడా, "మేము బందీలతో జియోనిస్టుల్లా వ్యవహరించం. మాకు ఇరానియన్ నాగరికత ఉంది. అమెరికాలా రాతియుగంలో జీవించడం లేదు" అని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించినప్పటి నుంచి ఈ యుద్ధం కొనసాగుతోంది. అప్పటి నుంచి మధ్యప్రాచ్యం అంతటా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగుతోంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 1,900 మందికి పైగా మరణించారు. గల్లంతైన పైలట్ కోసం అమెరికా డ్రోన్లు, విమానాలతో ముమ్మరంగా గాలిస్తోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com